Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 195 విశాఖపట్నం, 16 మే 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

# ఏపీలో 81.86 శాతం పోలింగ్

## సీఈఓ ముకేశ్ కుమార్ మీనా



ఏపీ వ్యాప్తంగా పోలింగ్ భారీ స్థాయిలో నమోదయిందని, అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా పలుచోట్ల 2గంటల వరకు పోలింగ్ కొనసాగినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ఈ నేపథ్యంలో సీఈఓ బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించి పోలింగ్ వివరాలను వెల్లడించారు. 3500 కేంద్రాల్లో సాయంత్రం 6 గంటలు దాటాక కూడా పోలింగ్ కొనసాగిందని చెప్పారు. ఆఖరి పోలింగ్ కేంద్రంలో రాత్రి 2 గంటలకు పోలింగ్ ముగిసినట్లు తెలిపారు.

మొత్తంగా 81.86 పోలింగ్ నమోదైనట్లు స్పష్టం చేశారు. ఇందులో ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2 శాతం నమోదయినట్లు తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే 2.09 శాతం పోలింగ్ పెరిగిందన్నారు. 2014లో 78.41

(మిగతా 2లో)

# వైఎస్ జగన్ ఇంట్లో ముగిసిన 41 రోజుల రాజశ్యామల చండీయాగం..!

**తాడేపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసింది. దీంతో ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా గడిపిన సీఎం జగన్ ఇప్పుడు కాస్త విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎల్లుండి విదేశాలకు వెళ్లేందుకు జగన్ సిద్ధమవుతున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి యూరప్ దేశాల్లో పర్యటన కోసం సీబీఐ కోర్టు అనుమతి కూడా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో 41 రోజులుగా తన ఇంట్లో నిర్వహిస్తున్న యాగాన్ని కూడా పూర్తి చేశారు.

తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసంలో గత 41 రోజులుగా రాజశ్యామల చండీయాగం జరుగుతోంది. ఇందులో భాగంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. వైసీపీ మరోసారి అధికారంలోకి రావాలని, ప్రజాహిత పాలన కొనసాగాలని కోరుతూ ఈ యాగం



నిర్వహిస్తున్నారు. 41 రోజులుగా జరుగుతున్న ఈ యాగాన్ని బుధవారం ముగించారు. ఈ రాజశ్యామల సహస్ర చండీయాగాన్ని నల్లపెద్ది శివరామ ప్రసాదశర్మ,

(మిగతా 2లో)

# నేటి నుంచి ఏపీ ఈఏపీ సెట్ 2024

అంధ్రప్రదేశ్ లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు గురువారం (మే 16) నుంచి 23వ తేదీ వరకు ఉమ్మడి ప్రవేశ పరీక్షలు (ఏపీ ఈఏపీసెట్-2024) జరగనున్నాయి. గురు, శుక్రవారాల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరగనుండగా మే 18 నుంచి 23 వరకు ఇంజనీరింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తొలి సెషన్, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష జరగనుంది.

ఇప్పటికే పరీక్ష ఏర్పాట్లను జేఎన్టీయూ కాకినాడ పూర్తి చేసింది. ఏపీ ఉన్నత విద్యామండలి ఆన్ లైన్ ద్వారా ఈ పరీక్ష నిర్వహించనుంది. ఇందుకోసం ఏపీలోని 47 సెంటర్లతో పాటు తెలంగాణలో మూడు సెంటర్ల లో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 3,61,640 మంది విద్యార్థులు ఏపీ ఈఏపీసెట్ రాయనున్నారు.

పరీక్షకు సంబంధించిన సందేహాలు ఏమైనా ఉంటే విద్యార్థులు 0884 2359599, 2342499 నంబర్లకు కాల్ చేయాలని జేఎన్టీయూ కాకినాడ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు సూచించారు.

నంధ్యాలలోని రెండు పరీక్ష కేంద్రాలను మార్చామని.. మార్చిన సెంటర్ల వివరాలతో కూడిన రివైజ్డ్ హాల్ టికెట్లను విద్యార్థులు https://cets.apsche.ap.gov.in/EAPCET/Eapcet/EAPCET_GetPrintHallticket.aspx వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని జేఎన్టీయూ కాకినాడ తాజాగా ఓ ప్రకటనలో తెలిపింది.

ఈ ఏడాది ఈఏపీ సెట్ దరఖాస్తులు పెరిగాయి. విద్యార్థుల ర్యాంకుల ఆధారంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీల్లో ప్రవేశాలు లభిస్తాయి. డీమ్డ్ యూనివర్సిటీల్లో 25 శాతం కోటాను కూడా ఈ పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు.

# శ్రీ విద్యా సర్వమాంగళ పీఠం చెప్పిందే వేదం..కూటమి విజయం బావుట తథ్యం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పట్టణం పార్వతీపురం పట్టణంలో శ్రీ విద్య సర్వమంగళ పీఠంలో పూర్తైన రాజ శ్యామల యాగం, హాజరైన పార్వతీపురం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ, తెలుగుదేశం నాయకులు మజ్జి కృష్ణమోహన్, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఫోన్ లో మాట్లాడుతూ, శ్రీ విద్య సర్వమంగళ పీఠంలో, ఎ కార్యక్రమం నిర్వహించిన, సఫలం అవుతుందని 2004 కూడా తెలుగుదేశం విజయంతో రావడం జరిగింది, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, పార్వతిపురం స్థానిక దుర్గ చెట్టు వద్ద కొలువై ఉన్న శ్రీ విద్య సర్వమంగళ దేవి దివ్య ఆశీస్సులు కలగాలని పీఠాధిపతి మురపాక కాళిదాసు శర్మ యాజి తల్లి అనుగ్రహం నాయకులు అందరికీ కలగాలని, రాబోయే ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రధికారాన్ని చంద్రబాబు నాయుడు సుభిక్షమైన పరిపాలన అందజేస్తారని అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.

# గిరిశిఖర గ్రామాల్లో దోమల మందు పిచికారీ పరిశీలన చేసిన డిఎంఓ



**పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం, (విశాఖ సమాచారమ్):** గిరి శిఖర గ్రామాలైన కీసరి,కీసరిగూడ లలో దోమల మందు పిచికారీ(ఐఆర్ఎస్)ని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి.జగన్ మోహనరావు బుధవారం పరిశీలించారు. మే15 నుండి జిల్లాలో ప్రారంభమైన మొదటి దశ దోమల మందు స్ప్రేయింగ్ పరిశీలనలో భాగంగా ఆయన సందర్శించారు.గ్రామంలో ప్రతీ ఇంటికీ దోమల మందును సక్రమంగా పిచికారీ చేస్తున్నదీ,లేనిదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. దోమల సంహారిణి ఏసిఎమ్5% రసాయనం కలిపే మోతాదు,స్ప్రే చేసిన గదులు మొదలైన వివరాల పై సిబ్బందిని ఆరా తీశారు.స్ప్రేయింగ్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు.స్ప్రే జరిగిన ఇళ్లకి ఆరోగ్య శాఖ నిర్దేశించిన విధంగా వేసిన

(మిగతా 2లో)

# కేరళలో పెరుగుతోన్న హెచ్1ఎన్1 కేసులు




కేరళలో వెస్ట్ నైలు జర్వం విజృంభిస్తోంది. ఈ జ్వరాలతో పాటు హెచ్1ఎన్1 కేసులు కూడా భారీగా పెరుగుతోన్నాయి. అలప్పుజ జిల్లాలో కేసులు పెరుగుతోన్నాయి. హెచ్1ఎన్1 కేసులు పెరుగుతున్న దృష్ట్యా అలప్పుజా జిల్లా వైద్యాధికారి (డీఎంఓ) అలర్ట్ జారీ చేశారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 35 హెచ్1ఎన్1 కేసులు నమోదు కాగా, ఏప్రిల్, మే నెలల్లోనే తొమ్మిది కేసులు నమోదయ్యాయి.

హెచ్1ఎన్1 గాలి, శరీర ద్రవాల ద్వారా వ్యాపిస్తుందని చెబుతున్నారు. ఇది అంటువ్యాధి చెబుతున్నారు. ప్రజలు బహిరంగంగా, రద్దీగా ఉండే ప్రదేశాల్లో, ఆసుపత్రి సందర్శనల సమయంలో మాస్కులు ధరించాలని సూచించారు. వ్యాధి సోకిన వారు తమను తాము ఒంటరిగా ఉంచుకోవాలని, ఇతరులతో కలవకుండా ఉండాలన్నారు. షుగర్, ప్రెషర్,

(మిగతా 2లో)

# అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

## 22 ,23వ తేదీలలో విశాఖలో నిర్వహణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని ఈ నెల 22,23 తేదీలలో విశాఖ పట్నంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కలిసి నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ కార్యదర్శి డాక్టర్ బి.బాలాజీ ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 22వ తేదీన బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో సదస్సు, ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. 23వ తేదీన ఏయూ వృక్షశాస్త్ర విభాగంతో కలిసి ఒకరోజు జాతీయ సదస్సును నిర్వహిస్తారు. జీవవైవిధ్యం దెబ్బతింటోందని, ప్రతీ వ్యక్తిని భాగస్వాములను చేస్తూ పరిరక్షణ దిశగా పనిచేస్తామన్నారు. జీవ వైవిధ్యత ప్రతీ వ్యక్తి జీవితంతో ముడిపడి ఉందన్నారు.

ఏపిబయోడైవర్సిటీ బోర్డ్ మెంబర్ సెక్రటరీ బి.వీ.ఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణ దిశగా ఏయూ చేసే కార్యక్రమాలకు తాము సహకారం అందిస్తామన్నారు. సంరక్షణ, పరిశోధన, అధ్యయన రంగాలకు ఉపయుక్తంగా జీవవైవిధ్య పరిరక్షణ చేయాలని సూచించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.పి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ బయో డైవర్సిటీ పార్క్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. దీనికోసం ప్రత్యేకమైన స్థలాన్ని సైతం గుర్తించడం జరిగిందన్నారు. ఏయూ వేదికగా వెయ్యి స్టార్టప్ సంస్థలు పని చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఏయూలో టెక్ హబ్‌లో ఇప్పటికే 172 సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. విదేశీ విద్యార్థుల సంఖ్య వెయ్యి మార్క్‌ని దాటిందన్నారు. ఏయూ

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 26-05-2024, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 3.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమోనీ
: 9393949345, 8074541283
Compli

(మొదటి పేజీ తరువాయిలు)

## ఏపీలో 81.86 శాతం పోలింగ్

శాతం, 2019లో 79.77 శాతం నమోదైందని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో అత్యధికంగా దర్శి నియోజకవర్గంలో 90.91 శాతం పోలింగ్ నమోదైతే, అత్యల్పంగా తిరుపతిలో 63.32 శాతం నమోదయినట్లు తెలిపారు.

అదే లోక్‌సభ స్థానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06 శాతం, అత్యల్పంగా విశాఖలో 71.11 శాతం పోలింగ్ నమోదయినట్లు సీఈఓ వివరించారు. 25 లోక్‌సభ స్థానాలకు 454 మంది, 175 శాసనసభ నియోజకవర్గాలకు 2వేల 387 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పేర్కొన్నారు. 4.14 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా 46, 389 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. అలాగే పోలింగ్ కోసం లక్షా 60 వేల ఈవీఎంలు వినియోగించినట్లు పేర్కొన్నారు.

పలు చోట్ల హింసాత్మక ఘటనలు నెలకొన్నాయని, వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా నియోజకవర్గాల్లో చెదురుమదురు ఘటనలు తప్పా, ఓటింగ్ ప్రశాంతంగా ముగిసిందన్నారు. రీపోలింగ్ ఫిర్యాదులేవీ రాలేదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎంలన్నిటినీ 350 స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచామన్నారు. ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడుతాయని సీఈవో మీనా తెలిపారు.

**జిల్లాలవారీగా ఓటింగ్ శాతాలు ఇలా..**

అల్లూరి సీతారామరాజు - 72..20 శాతం, అనకాపల్లి- 83.84 శాతం, అనంతపురం- 81.08 శాతం, అన్నమయ్య- 77.83 శాతం, బాపట్ల- 85.15 శాతం, చిత్తూరు- 87.09 శాతం, అంబేద్కర్ కోనసీమ- 83.84 శాతం, తూర్పు గోదావరి- 80.93 శాతం, ఏలూరు- 83.67 శాతం, గుంటూరు- 78.81 శాతం, కాకినాడ- 80.31 శాతం, కృష్ణా- 84.05 శాతం, కర్నూలు- 76.42 శాతం, నంద్యాల- 82.09 శాతం ఎన్టీఆర్- 79.36 శాతం, పల్నాడు- 85.65 శాతం, పార్వతీపురం మన్యం- 77.10 శాతం, ప్రకాశం- 87.09 శాతం, పొట్టిశ్రీరాములు నెల్లూరు- 79.63 శాతం, శ్రీ సత్యసాయి- 84.63 శాతం, శ్రీకాకుళం- 75.59 శాతం, తిరుపతి- 78.63 శాతం, విశాఖపట్నం- 70.03 శాతం, విజయనగరం- 81.33, పశ్చిమ గోదావరి- 82.59 శాతం, వైఎస్సార్- 79.58 శాతం.

## వైఎస్ జగన్ ఇంట్లో ముగిసిన 41 రోజుల రాజశ్యామల చండీయాగం..!

గౌరావర్జుల నాగేంద్రశర్మ నిర్వహించారు.

తాడేపల్లిలోని జగన్ నివాసంలో 41 రోజుల పాటు యాగం 45 మంది వేద పండితులు ఇందులో పాల్గొన్నారు. ఇవాళ ముఖ్యమంత్రి నివాసంలో పూర్ణాహుతికి ఉపయోగించే ద్రవ్యాలకు సీఎం వైయస్.జగన్‌తో షోడషోపచార పూజలు చేయించిన వేద పండితులు...అనంతరం ముఖ్యమంత్రికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో చండీయాగ నిర్వాహకులు అరిమండ వరప్రసాదరెడ్డి, విజయశారదరెడ్డి దంపతులు, పడమట సురేష్‌బాబు పాల్గొన్నారు.

## గిరిశిఖర గ్రామాల్లో దోమల మందు పిచికారీ పరిశీలన చేసిన డిఎంఓ

మార్కింగ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎంఓ అక్కడి ప్రజలకు స్ప్రేయింగ్ ఆవశ్యకతను వివరిస్తూ దోమతెరల వినియోగంపై అవగాహన కలిగించారు.గ్రామంలో జ్వర లక్షణాలతో ఎవరైనా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు.మలేరియా అదుపులో ఉంచేందుకు స్ప్రేయింగ్ దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ డి.సూర్యనారాయణ,సబ్ యూనిట్ అధికారి మోహన రావు,పంచాయతీ కార్యదర్శి పి.లక్ష్మి,మలేరియా సాంకేతిక సూపర్వైజర్ అప్పల నాయుడు,సూపర్వైజర్ శ్రీనివాసరావు,హెల్త్ అసిస్టెంట్ రాధా కృష్ణ,ఏఎన్ఎం ప్రభావతి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో పెరుగుతోన్న హెచ్1ఎన్1 కేసులు

ఊపిరితిత్తులు, కిడ్నీ వ్యాధులతో సహా గర్భిణీలు, వివిధ వ్యాధులకు చికిత్స పొందుతున్న వారికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్1ఎన్1 పరీక్షలు, చికిత్స ఉచితంగా అందుబాటులో ఉంటాయి. జ్వరం, జలుబు, బాడీ పెయిన్ వంటి లక్షణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీయ మందులను ఆశ్రయించకూడదని డీఎంవో తెలిపారు. జిల్లాలో బర్డ్‌ఫ్లూ విస్తరిస్తున్న నేపథ్యంలో హెచ్1ఎన్1 కేసుల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. హెచ్1ఎన్1, బర్డ్ ఫ్లూ రెండూ ఇన్ఫ్లుఎంజాగా వర్గీకరించబడిన వైరల్ జ్వరాలు అని వైద్యులు చెబుతున్నారు. మానవులు బర్డ్ ఫ్లూ బారిన పడే అవకాశాలు తక్కువగా ఉన్నప్పటికీ, అలాంటి ఏదైనా సంఘటన ఆరోగ్య సంరక్షణకు విపత్తును కలిగిస్తుందన్నారు.

బర్డ్ ఫ్లూ గుర్తించిన ప్రాంతాల్లో నివసించేవారు, బాతులు మరియు కోళ్ల పెంపకంలో నిమగ్నమై ఉన్నవారు ఆరోగ్య కార్యకర్తల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కోరుతున్నారు. జ్వరం, దగ్గు, శ్వాస ఆడకపోవడం, జలుబు, కఫంలో రక్తం వంటి ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని డీఎంవో తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందడంతో జిల్లాలో 60 వేలకు పైగా పక్షులను చంపేశారు. బర్డ్ ఫ్లూ నియంత్రణలో ఉందని, వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధమైందని పశుసంవర్ధక శాఖ మంత్రి జె.చించురాణి తెలిపారు.

## అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

నలుమూలలా ఏర్పాటు చేసిన స్టార్టప్ కేంద్రాలు టెక్, ఫార్మ, ఫుడ్ సైన్స్, ఆక్వాకల్చర్ తదితర రంగాలలో పనిచేస్తున్నాయన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, వృక్షశాస్త్ర విభాగం ఆచార్యులు ఎస్.బి పడాల్, సంధ్య దీపిక, రత్నకుమార్, బలరాం పడాల్, డాక్టర్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వర్సిటీ తరపున డాక్టర్ బాలాజీని సత్కరించారు.

## జేసీ ప్రభాకర్‌రెడ్డికి అస్వస్థత.. సికింద్రాబాద్ కిమ్స్‌లో చికిత్స

**తాడిపత్రి:** అనంతపురం జిల్లా తాడిపత్రిలో మంగళవారం జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో ఆందోళన కారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. దాని ప్రభావంతో మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా జేసీ ప్రభాకర్‌రెడ్డి సికింద్రాబాద్ కిమ్స్‌లో చికిత్స పొందుతున్నారని ఆయన కుమారుడు జేసీ అస్మిత్‌రెడ్డి తెలిపారు. ఆయన్ను చూసేందుకు కార్యకర్తలు రావొద్దని విజ్ఞప్తి చేశారు. వైద్య నిర్ధరణ పరీక్షలు పూర్తయిన తర్వాత బులెటిన్ విడుదల చేస్తామని వైద్యులు ప్రకటించారు.

**పంచాంగం**

గురువారం 16-05-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంతరుతువు
వైశాఖమాసం

| | |
|---|---|
| తిథి | : బ. అష్టమి తె. 07.20 |
| నక్షత్రం | : మఘ రా. 07.10 |
| వర్జ్యం | : ఉ. 06.03 ల 07.48 |

## రూ.91 కోట్ల ఆస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపిన కంగనా రనౌత్



హిమాచల్ ప్రదేశ్ మండి లోక్ సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సినీ నటి కంగనా రనౌత్ తన ఆస్తులను వెల్లడించారు. రూ.91 కోట్ల విలువచేసే ఆస్తులు తన పేరిట ఉన్నట్టు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అఫిడవిట్ వివరాల ప్రకారం, రూ.62.92 కోట్ల స్థిరాస్తులు, రూ.28.73 కోట్ల చరాస్తులు కలిగి ఉన్నట్లు వెల్లడించారు.

తన చేతిలో నగదు రూపంలో రూ.2 లక్షలు ఉన్నట్టు వెల్లడించారు. రూ.1.35 కోట్ల బ్యాంక్ బ్యాలెన్స్ ఉందని తెలిపారు. ముంబై, పంజాబ్, మనాలీలో తన ఆస్తులు ఉన్నాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.4 కోట్ల 12 లక్షల పైచిలుకు ఆదాయం పన్నుగా చెల్లించినట్లు తెలిపారు. సొంతంగా తనకు బీఎండబ్ల్యూ 7 సిరీస్ సహా మూడు లగ్జరీ కార్లు ఉన్నట్లు తెలిపారు.

తన వద్ద రూ.5 కోట్ల విలువైన 6.70 కిలోల బంగారం ఉందని, రూ.5 లక్షల విలువైన 60 కిలోల వెండి ఉందని, రూ.3 కోట్ల విలువైన 14 క్యారెట్ల డైమండ్స్ ఉన్నట్లు వెల్లడించారు. 50 ఎల్ఐసీ పాలసీలు ఉన్నట్లు తెలిపారు.

## దభోల్కర్ హత్య కేసులో తీర్పుపై భారత నాస్తిక సమాజం అసంతృప్తి

### కీలక సూత్రధారులను శిక్షించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ హేతువాది దభోల్కర్ హత్య కేసులో తీర్పుపై భారత నాస్తిక సమాజం అసంతృప్తి చేస్తుందని కీలక సూత్రధారులను కఠినంగా శిక్షించాలని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు టి శ్రీరామ్మూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ హేతువాది డా. నరేంద్ర దభోల్కర్ ని 2013, ఆగస్టు 20న ఓంకారేశ్వర బ్రిడ్జిపై మార్నింగ్ వాకింగ్ చేస్తుండగా సంఘ పరివార్ దుండగులు దారుణంగా కాల్చి చంపారని తెలిపారు. దీనిపై పూణేలోని ప్రత్యేక కోర్టు సచిన్ అందూరే, శరత్ కలాస్కర్లకు యావజ్జీవ



కఠిన కారాగార శిక్ష విధిస్తూ ఈ నెల 10న తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. అయితే హత్యకు కీలక సూత్రధారులైన వీరేంద్ర తవాకే, అడ్వకేట్ సంజీవ్ పునలేకర్, విక్రమ్ భావేలను నిర్దోషులుగా విడుదల చేసిందని తెలిపారు. వారిపై నేరాన్ని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమవడంపై తమ సంస్థ అసంతృప్తి వ్యక్తం చేస్తుందని స్పష్టం చేశారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా చట్టం చేయాలని కోరుతూ దభోల్కర్ దీర్ఘకాలంగా పోరాడారని ఆయన గుర్తు చేశారు. ఆయన మరణించిన తరువాత ప్రభుత్వం చట్టం చేసిందని, అయితే దభోల్కర్ హత్యకు సూత్రధారులను శిక్షించుటకు మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాల్సిందిగా ఆయన కోరారు. మీడియాతో మాట్లాడిన వారిలో శ్రీరామ్మూర్తి పాటు భానాస కేంద్ర కమిటీ సభ్యులు జె. రవి, వై. నూకరాజు కూడా ఉన్నారు.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

# విశాఖ సమాచారమ్

గురువారం 16-05-2024


## "మారేడు చెట్టు - విశిష్టత"

లక్ష్మీదేవి కుడిచేతితో సృష్టించిన చెట్టు మారేడు చెట్టు.

అందుకే ఆ చెట్టుకు పండిన కాయను 'శ్రీఫలము' అని పిలుస్తారు.

సృష్టిలో మారేడు చెట్టుకు ఒక గొప్పతనం ఉంది.

అది పువ్వు పూయకుండా కాయ కాస్తుంది.

మారేడు కాయలో ఉన్న గుజ్జును చిన్న కన్నం పెట్టి తీసి దానిని ఎండబెట్టి అందులో విభూతి వేసి ఆ విభూతిని చేతిలో వేసుకుని పెట్టుకునేవారు.

మారేడు ఆయుర్వేదము నందు ప్రధానంగా ఉపయోగ పడుతుంది.

ఈ మారేడు దళము మూడుగా ఉంటుంది.

అందుకే 'త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధం! త్రిజన్మ పాప సంహారం ఏకబిల్వం శివార్పణం!!' అని తలుస్తాము.

దళములు దళములుగా ఉన్నవాటినే కోసి పూజ చేస్తారు. ఈ దళం మూడు ఆకులుగా ఉంటుంది.

అరుణాచలంలో బహుబిల్వదళం ఉంటుంది. అది మూడు, తొమ్మిది కూడా ఉంటాయి.

పుష్పములను పూజ చేసేటప్పుడు తొడిమ లేకుండా పూజ చేయాలి.

కానీ మారేడు దళమును పూజ చేసేటప్పుడు కాడను తీసివేయకుండా ఈనెను పట్టుకుని శివలింగం మీద వేస్తారు.

మనకి శాస్త్రంలో అయిదు లక్ష్మీ స్థానములు ఉన్నాయని చెప్పారు. అందులో మారేడు దళము ఒకటి.

మారేడు దళంతో పూజ చేసినప్పుడు బిల్వం ఈనె శివలింగమునకు తగిలితే ఐశ్వర్యం కటాక్షింపబడుతుంది.

ఇంట్లో ఐశ్వర్యం తగ్గుతున్నా, పిల్లలకు ఉద్యోగములు రాకపోవడం మొదలగు ఇబ్బందులు ఉన్నా, మూడు ఆకులు ఉన్న దళములను పట్టుకుని శివునికి పూజ చేయాలి.

శివుడిని మారేడు దళంతో పూజ చేయగనే ఈశ్వరుడు త్రియాయుషం అంటాడట.

'బాల్యం, యౌవనం, కౌమారం ఈ మూడింటిని నీవు చూస్తావు' అని ఆశీర్వదిస్తాడుట. కాబట్టి ఆయుర్దాయం పూర్తిగా ఉంటుంది.

శివుని మారేడు దళములతో పూజించే వ్యక్తి మూడు గుణములకు అతీతుడు అవుతాడు.

మారేడు దళం శివలింగం మీద బోర్లాపడితే జ్ఞానం సిద్ధిస్తుంది.

ఇంత శక్తి కలిగినది కాబట్టే దానికి "శ్రీసూక్తం"లో 'అలక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే' (అమ్మా అలక్ష్మిని, దరిద్రమును పోగొట్టెదవు గాక) అని చెప్తాము.

మనిషికి మూడు గుణములు, మూడు అవస్థలు ఉంటాయి.నాల్గవ దానిలోకి వెళ్ళడు. నాల్గవది తురీయము. తురీయమే జ్ఞానావస్థ.

అటువంటి తురీయంలోకి వెళ్ళగలిగిన స్థితి శివలింగమును మారేడు దళముతో పూజ చేసిన వారికి వస్తుంది. మారేడు చెట్టుకి ప్రదక్షిణం చేస్తే మూడు కోట్లమంది దేవతలకి ప్రదక్షిణం చేసినట్లే. ఇంట్లో మారేడు చెట్టు ఉంటె ఆ మారేడు చెట్టు క్రింద కూర్చుని ఎవరయినా జపం చేసినా పూజ చేసినా అపారమయిన సిద్ధి కలుగుతుంది.

యోగ్యుడయిన వ్యక్తి దొరికినప్పుడు ఆ మారేడు చెట్టుక్రింద చక్కగా శుభ్రం చేసి ఆవుపేడతో అలికి, పీట వేసి, ఆయనను అక్కడ కూర్చోపెట్టి, భోజనం పెట్టాలి. అలా చేసిన వ్యక్తికి కోటిమందిని తీసుకువచ్చి ఏక కాలమునందు వంటచేసి అన్నం పెట్టిన ఫలితం ఇవ్వబడుతుంది.

శాస్త్రము మనకు లఘువులు నేర్పింది. మారేడు చెట్టు అంత గొప్పది. మారేడు చెట్టు మీదనుండి వచ్చే గాలి మిక్కిలి ప్రభావం కలది.

అసలు మారేడు చెట్టు పేరులోనే చాలా గొప్పతనం ఉంది. 'మా-రేడు' తెలుగులో రాజు ప్రకృతి, రేడు వికృతి. మారేడు అంటే మా రాజు.

ఆ చెట్టు పరిపాలకురాలు. అన్నిటినీ ఇవ్వగలదు. ఈశ్వరుడు ఈ చెట్టు రూపంలో ఉన్నాడు. అది పువ్వు పూయవలసిన అవసరం లేదు. ద్రవస్థితిని పొందకుండా వాయుస్థితిని పొందిన కర్పూరంలా మారేడు పువ్వు పూయకుండా కాయ కాస్తుంది.

అందుకే మీకు ఏది చేతనయినా కాకపోయినా మీ జీవితమును పండించుకోవడానికి వాసనా బలములను మీరు ఆపుకోలేకపోతే ప్రయత్నపూర్వకంగా పాపం చేయడానికి మీ అంత మీరు నిగ్రహించుకోలేకపాతే మీ మనస్సు ఈశ్వరాభిముఖం కావడానికి మూడు విషయములు శాస్త్రంలో చెప్పబడ్డాయి.

అందులో

1 మొదటిది తప్పకుండా భస్మ ధారణ చేయడం.

2 రెండవది రుద్రాక్ష మెడలో వేసుకొనుట,

3 మూడవది తప్పకుండా మారేడు దళములతో శివలింగార్చన జీవితంలో ఒక్కసారయినా చేయుట.

ఈ మూడు పనులను ప్రతివ్యక్తి తన జీవితంలో చేసి తీరాలని పెద్దలు చెప్తారు.

# భారీ మెజార్టీతో గెలుపు తథ్యం : కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం లో భారీ మెజార్టీ తో తన గెలుపు తథ్యం అని కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేసారు. స్థానికం గా ఆయన క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గం లో పోలింగ్ సరళి పై పార్టీ శ్రేణులు, పోలింగ్ ఏజెంట్ల తో సమీక్షించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 2014 లో తనకు వచ్చిన 37500 మెజార్టీ ని 2024 లో తానే బ్రేక్ చేయనున్నానని అన్నారు, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉహించిన దానికంటే ఓటర్లు అత్యధికం గా పాల్గొనడం రాష్ట్రం లో కూటమి విజయానికి సంకేతం అని ఆయన అన్నారు. మోడీ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల చరిష్మా తో కలయిక, వైకాపా ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత అధికారం పార్టీ అభ్యర్థుల పట్ల ప్రజల వ్యతిరేకత వంటివి తమ విజయాన్ని సునాయసం చేస్తున్నాయని ఆయన అన్నారు. జూన్ 4 న జగన్ రాజీనామా, జూన్ 9 న చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయం అని ఆయన అన్నారు. రాష్ట్రం లో పోలింగ్ జరుగుతున్నప్పుడు అధికార పార్టీ కవ్వింపులు ఉన్నప్పటికీ ఎన్నికల సంఘము ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించడం అభినందనీయం అని ఆయన అన్నారు.రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడుతున్నందుకు, అలాగే భీమిలి లో తాను గెలవబోతున్నందుకు సహకరించిన కూటమి పార్టీ ల కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలను తెలియజేసారు.కార్యక్రమం లో టీడీపీ, బీజేపీ ఇంచార్జిలు కోరాడ రాజబాబు, కె రామానాయుడు జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్, టీడీపీ నాయకులు గంటా నూకరాజు, డి ఏ ఎన్ రాజు, మారోజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పోలింగ్ 75.96 శాతం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర విభజన అనంతరం అత్యంత ప్రాముఖ్యత కలిగినది, అతి పెద్ద నియోజకవర్గం అయిన భీమిలినియోజకవర్గం లో ఈ ఏడాది మే 14 న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 75.96 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఇది 2019 లో జరిగిన పోలింగ్ (73.90 శాతం) కంటే 2.06 అధికం. భీమిలి నియోజకవర్గం( భీమిలి, పద్మనాభం, ఆనందపురం, విశాఖ రూరల్: (జీవీఎంసీపరిధి) మధురవాడ, పి ఎం పాలెం, ఎండాడ, సాగర్ నగర్, ఋషికొండ, ఆరిలోవ, చిన గదిలి, అడవి వరం, సింహాచలం తదితర ప్రాంతాలు) లో మొత్తం ఓటర్లు 3 లక్షల 63 వేల 013 మంది వీరిలో పురుషులు 1లక్ష 78వేల 090, స్త్రీలు 1లక్ష 84 వేల 908మంది ఇతరులు 15 మంది. వీరిలో పురుషులు 1లక్ష 35 వేల 301 మంది, స్త్రీలు1లక్ష 40 వేల 446 మంది (ఇతరులు 0)మొత్తం 2లక్షల 75 వేల 557 మంది తం ఓటు హక్కును వినియోగించుకొన్నారు. (పోలింగ్ శాతం 75.96). నియోజక వర్గం లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 359.

**ప్రాంతాల వారీగా పోలింగ్ సరళి :** అత్యధికం ఆనందపురం మండలం : 88.26 శాతం, అత్యల్పం: 45 వ డివిజన్ 65.22 శాతం.

**భీమునిపట్నం మండలం:** 85.85 శాతం, పద్మనాభం మండలం 86.75 శాతం, జీవీఎంసీ 1 వ డివిజన్ 72.76,2 వ డివిజన్ 76.81,3 వ డివిజన్ 68.93శాతం,4 వ డివిజన్ 78.48 శాతం,5 వ డివిజన్ 70.18 శాతం,6 వ డివిజన్ 68.29 శాతం,7 వ డివిజన్ 66.50 శాతం,8 వ డివిజన్ 69.67 శాతం,14 వ డివిజన్ 66.90శాతం,15 వ డివిజన్ 65.80 శాతం,89 వ డివిజన్ 70.65 శాతం,98 వ డివిజన్ 68.62 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

**అత్యధిక పోలింగ్ జరగడం విశేషం:** నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాస్కరరెడ్డి : భీమిలి నియోజకవర్గం లో ఎన్నడూ లేనంతగా 2024 లో అత్యధికం గా పోలింగ్ నమోదు కావడం విశేషం అని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక ఆర్ డి ఓ భాస్కరరెడ్డి అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత 2019 లో 73.90 శాతం పోలింగ్ నమోదు అయితే 2.06 అధికం తో 2024 లో 75.96 శాతం నమోదు కావడం విశేషం అన్నారు. ఈ సారి కొత్తగా ఓటు హక్కు పొందిన యువత, వృద్ధులు, దివ్యాంగులు తదితరులు ఉత్సాహం గా ఓటు వేశారని ఆయన అన్నారు. నియోజక వర్గం లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నం కాకుండా పోలింగ్ ప్రశాంతం గా జరగడం సంతృప్తిని కలిగించిందని ఆయన అన్నారు. ఈ సందర్భం గా పోలింగ్ లో పాల్గొన్న ఓటర్లకు ఆయన కృతజ్ఞతలను తెలియజేసారు.

## నేడు పలు ప్రాంతాలలో తాగునీటి సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జోన్ ప్రాంతం లో పలుప్రాంతాలలో గురువారం తాగు నీటి సరఫరాకు అంతరాయము ఏర్పడనున్నట్లు భీమిలి జోనల్ కమిషనర్ కనక మహలక్ష్మి తెలిపారు. స్థానికం గా బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆమె పేర్కొంటూ జీవీఎంసీ తాగు నీటి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తగరపువలస, చిట్టివలస - చిల్లపేట చెరువు ప్రాంతం నుండి భీమిలి జీవీఎంసీ స్టేడియం వరకు తాగునీరు మెరుగు పరుచుఉద్దేశ్యం తో 350ఎంఎం డి1 పైప్ లైన్ వేసియన్నారువాటి నుండి ఇంటర్ కనెక్షన్ పనులు చేపట్టనున్న దృష్ట్యా 800కెఎల్,450కెఎల్ సామర్థ్యం గల రిజర్వాయర్ల నుండి సరఫరా కావాలసిన తాగు నీరు భీమిలి ఎగువపేట, బోయ వీధి, గంట స్థంభంప్రాంతం,తోటవీధి, అప్పికొండ వీధి,కృష్ణా కోలనీ, గొల్లలపాలెం, బ్యాంక్ కోలనీ ప్రాంతాలలో తాగు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్న దృష్ట్యా ప్రత్యామ్నాయం ఆయా ప్రాంతాలలో టాంకర్ ల ద్వారా తాగు నీటిని సరఫరా చేయనున్నామని కావున తాగు నీటి వినియోగదారులు గమనించి జీవీఎంసీ తాగునీటి విభాగం సిబ్బందికి సహకరించాలని ఆమె ఆప్రకటన లో కోరారు.

# ఫేస్‌బుక్ పోస్ట్!

(దివంగత జార్జ్ ఫెర్నాండిజ్ గురించి నేను తెలుసుకున్న కొన్ని విషయాలు. ఆ తండ్రి తన కొడుకును చర్చికి ఫాదర్ గానో ధర్మగురువుగానో చేయాలని ఆశపడ్డాడు. ఇష్టం కాలేదు కొడుకుకు. ఈ దేశపు మట్టి గుణం చూడండి. కొడుకు తనకు ఉపదేశం చేసే వాళ్ళనే ప్రశ్నించడం మొదలుపెట్టాడు. ఆ మతంలో ఆచారాల్లో చెప్పేదొకటి చేసేదొకటి అని ధృడపరచుకున్నాడు. ఎట్టిపరిస్తితుల్లోనూ మనసుకు నచ్చని పని చేయనేకూడదని నిశ్చయించుకున్నాడు. అతడడిగే ప్రశ్నలకు ధర్మగురువులు ఉత్తరం ఇవ్వలేకపోయేవారు. తండ్రికి ఫిర్యాదు చేశారు కొడుకుమీద. తండ్రికి కోపం వచ్చి ఇంటినుండి వెలేశాడు. అనుమానాలు, ప్రశ్నలు సహజమైన సమాజవాదియొక్క మూల గుణాలు. అతడు జార్జ్ ఫెర్నాండెజ్.. జార్జ్ ఏమాత్రం బెదరలేదు.. ఒకరివద్ద చిన్నపనికి చేరుకున్నాడు. అక్కణ్ణుండి ముంబై వెళ్ళి కార్మిక నాయకుడైన డిమెల్లో అనే వ్యక్తివద్దకు చేరాడు. అక్కడే ఉండే సోషలిస్ట్ పార్టీ కచేరీ బెంచీమీద పడుకునేవాడు. కడుపారా రొట్టెముక్కకూ కష్టమయ్యేది. ముంబై ఫుట్ పాత్ పై కూడా చాలా రాత్రులు గడపాల్సివచ్చింది. అంత కష్టం.. ఆ స్థలానికీ రోజా కొట్లాటలు.. రౌడీలతో తొందర. ఒకరాత్రి నిద్రపోవడానికి పావలా సుంకంగా ఇచ్చుకోవాల్సివచ్చేది. ఒక్కోసారి జీవితం లో మలుపులు.. కష్టాలు మనిషిని ఉన్నతస్థితికి తీసుకుపోతాయి. చూస్తూండగానే జార్జ్ కార్మికనాయకుడై ఎదిగాడు. అకస్మాత్తుగా అతడు కాంగ్రెస్ లో ప్రభావంతమైన నాయకుడిగా వెలుగుతున్న ఎస్.కె. పాటిల్ అనే వ్యక్తిపై ఎన్నికల్లో నిలవాల్సిన సందర్భం వచ్చింది. ఎస్.కె.పాటిల్ అనే వ్యక్తికి ఎంత అహంకారం అంటే "నన్ను ఓడించడం ఆ దేవుడితరమూ కాదు" అనేంతగా. ఆ అహంకారం పేదప్రజల ఆరాధ్యదేవత అని చిత్రింపబడిన, ప్రజలకుండే మూఠ?, మూఢ అభిమానం పొందిన ఇందిరాగాంధీ వల్ల వచ్చింది. దీనికి నెహ్రూ గాంధీ ల ఫోటోలూ తోడవడంతో కాంగ్రెస్ నాయకుల అహంకారం పేద ప్రజలతో ఆడుకునేలా చేసేది. జార్జ్ బుద్ధివంతుడు. కరపత్రాలు ముద్రించాడు. తనే స్వయంగా ప్రతి ఓటరువద్దకూ వెళ్ళి పంచి చెప్పసాగాడు "సోదరులారా.. నిజం.. దేవుడిని ఓడించడం ఎవ్వరితరమూ కాదు. అయితే అహంకారంతో ఉన్న ఎస్.కె.పాటిల్ ను ఓడించడం కష్టం కాదుకదా.. ఆలోచించండి" ఓటరు మహాశయుడు కరుణించాడు.. ఓట్లవర్షం కురిపించాడు. అహంకారులైన కాంగ్రెస్ నాయకులేకాదు ఇందిగాగాంధీ కనుబొమలు పైకెగిసేలా చేశాడు.

1975లో ఎమర్జెన్సీ వచ్చింది.. ఉన్న కోపం.పగ చల్లార్చుకోడానికి జార్జ్ ను చేతులకు సంకెళ్ళు వేసి జైలులో పెట్టారు. ప్రజాపక్ష నాయకుడుకదా.. అదరలేదు బెదరలేదు. జైలునుండే ఎన్నికల్లో పోటీ చేశాడు జార్జ్. జార్జ్ కు అతడి తల్లి ప్రోత్సాహం అందించి ప్రజల్లో ప్రచారం చేసింది. ఆ గెలుపు భవ్యమైనది. ఇందిరాగాంధీనీ భయపడేలా చేసింది. అంత గొప్ప గెలుపది. ఇందిరాగాంధి హయాం లో దేశం మొత్తం గుత్తాధిపత్యంలో ఉండేది. మీడియా సంస్థలు అధికారపక్షం ఏం చెబితే అదే రాసే పరిస్థితి. రేడియో గురించి ఏమీ చెప్పాల్సిన అవసరం లేదు. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పై వ్యతిరేకతను వ్యక్తపరుస్తూ జార్జ్ భారత్ బంద్ పిలుపిచ్చాడు. రైల్వేలతో సహా దేశం మొత్తం ఒకరోజుపాటు సంపూర్ణ బంద్ ఆచరించింది. అదీ జార్జ్ పై ప్రజలకున్న గౌరవం..నమ్మకం. ఆయనకున్న బలం. మొరార్జీదేశాయి అధికారం లో ఉండగా కేంద్ర సమాచార శాఖ మంత్రయ్యాడు. తర్వాత మానవ వనరులశఖా మంత్రి అయ్యాడు. ప్రపంచం మొత్తం కాంగ్రెస్ చెట్టులా ప్రాకిన కోకాకోలా కంపెనీ పానీయాలవల్ల ఆరోగ్యానికి హాని అని తెలిపి ప్రపంచపు ఒత్తిళ్ళలోనూ కోకాకోలా ను దేశం నుండి బ్యాన్ చేసేశాడు. జార్జ్ ధీరుడు.. వీరుడు. ఏవిధమైన విదేశీ ఒత్తిళ్ళకూ లంచాలకూ లొంగలేదు. ముందు జనతాపార్టీ ముక్కలవడంతో లాలూ ప్రసాద్ యాదవ్ జతలో చేరాడు. అప్పట్లో లాలూకు మంచి ప్రజాబలం.. (ఇప్పటికీ ఉన్నది.. వేరే రకంగా.. అది వేరే విషయం) యాదవకులానికి చెందిన లాలూ కులరాజకీయాలు చేస్తుంటే తట్టుకోలేక జార్జ్ బయటికొచ్చేశాడు. స్వంతంగా సమతాపార్టీ స్థాపించాడు. జార్జ్ తో నితీష్ కుమార్ జతకలిశాడు. బిహార్ లో సమతాపార్టీ వేళ్ళూనుకుంది. అదే ఇప్పుడు జెడియుగా పేరు మార్చుకుంది.

ముందు అటల్ బిహారీ వాజపేయి జతకలిశాడు. అటల్ జార్జ్ పై పూర్తి నమ్మకంతో రక్షణశాఖను అప్పగించి మంత్రిని చేశాడు. భారతదేశం అంటే ఏమిటో ప్రపంచానికి తొలిసారి చెప్పిన త్రిమూర్తులు అటల్, జార్జ్ మరియు అబ్దుల్ కలాం. ఫోక్రాన్ అణుబాంబ్ ప్రయోగం, కార్గిల్ యుద్ధాన్ని సమర్థవంతంగా నియంత్రించగలిగారు. కార్గిల్ యుద్ధరంగానికే వెళ్ళారు జార్జ్. సైనికులు పడే కష్టాన్ని కళ్ళారాచూసి చలించిపోయారు. సైనికులు హిమాలయాల్లో సంచరించడానికి సరైన బూట్లు ఇవ్వలేని కాంగ్రెస్ పై రగిలిపోయారు. బులెట్ ప్రూఫ్ జాకెట్ అవశ్యకత ఉండింది. వెంటనే అక్కడి అందరు సైనికులకూ ఈ వసతులు కల్పించాడు.. అదీ సమర్థత అంటే. జార్జ్ ఫెర్నాండెజ్ మార్గదర్శనంలో మన సైన్యం పాకిస్తాన్ సైనికుల్ని మట్టికరిపించి తోకముడిచేలా చేసింది. యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల దేహాలను వారి ఇళ్ళ స్థలాలకు పంపే ఏర్పాట్లు చేయబోగా శవపేటికల అవసరం వచ్చేది. తక్షణం విదేశాలనుండి శవపేటికలను తెప్పించి వీరసైనికులను వారి ఇళ్ళకు గౌరవంగా పంపించేవారు. ఇక్కడ విషయం వేరొకటి.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ శవపేటికల కొనుగోలులో అక్రమాలు జరిగాయని అందులో జార్జ్ ఫెర్నాండెజ్ హస్తముందని ఆరోపణలు చేసింది. "జార్జ్ లంచం తిన్నాడు.. దేశానికి మోసం చేశాడు. క్షమాపణ చెప్పాలి... శవపేటికల కుంభకోణంపై దర్యాప్తు చేయాలి" ఇదీ కాంగ్రెస్ మూర్ఖపు వాదన. పచ్చ కామెర్లు వచ్చిన రోగికి లోకం పచ్చగానే కనబడుతుందట. బలహీనమైన సంకీర్ణప్రభుత్వంలో చిన్నచిన్న లుకలుకలు.. దేశం మొత్తమ్ కాంగ్రెస్ పార్టీ మీడీయాద్వారా శవపేటికల స్కాం అంటూ హల్ చల్ చేసింది. పాపం జార్జ్ ఫెర్నాండెజ్.. ఆయనకు కనీసం బ్యాంక్ అకౌంట్ లేదు. రెండు గదుల ఇల్లు. ఒకే ఒక స్యూట్ కేస్ అందులో ఒక జుబ్బా, పైజమా సెట్టు, టూత్ బ్రష్, పేస్టు. వీటితోపాటు ఒక జత హవాయి చెప్పులు. వేసుకున్న జుబ్బా పక్క జేబులో ఒక్క పైసా కూడా ఉండేదికాదు. ఎందరెన్ని చెప్పినా వారించేవారు.

ఎక్కడికైనా సభలకు సమావేశాలకు వెళ్ళడానికి టికెట్లను పార్టీ సమకూర్చేది. హోటల్ లో కూడా భోజన వసతి పార్టీనే చేయాలి. పొరబాటున రోజువారీ భోజనం రాకుంటే జార్జ్ ఉపవాసం చేసేవారేగానీ ఎవ్వరికీ కనీసం విషయం చెప్పేవారే కారు. ఇటువంటివ్యక్తి వీరమరణం పొందిన సైనికుల వెల కట్టలేని దేహాలను వారి కుటుంబాలకు సాగించేందుకు అవసరమయ్యే శవపేటికలకోసం లంచం తీసుకుంటారా? పార్టీల పైశాచిక రాజకీయనృత్యానికి కుంగిపోయాడు. కళ్ళల్లో నీరు ధారలా కారడం లేదూ...!?

జార్జ్ ఫెర్నాండెజ్ అనుకునుంటే ఎంత డబ్బు, ఆస్తి సంపాదించేవారు? గ్రామం లోని సర్పంచ్ కూడా కోట్లకు పడగలెత్తుతాడు.. ఓ సామాన్య ప్రభుత్వాధికారి తరతరాలు కూర్చుని తినేలా సంపాదిస్తాడు. అటువంటిది జార్జ్ ఎందుకు పార్టీలతో నిందలు పడాల్సి వచ్చింది? నిజంగా డబ్బు తిని ఉంటే ఈ నింద అసలు పడేదా?

అత్యంత సరళమైన, సౌమ్యగుణం, వ్యక్తిత్వాన్ని పొందిన జార్జ్ ఫెర్నాండెజ్ గారిని తలచుకుంటేనే కన్నీళ్ళు ఆగవు. ఇటువంటి మహనీయుణ్ణి రాజకీయం కోసం వాడుకుంది కాంగ్రెస్ పార్టీ.

కర్ణాటకలోని మంగళూరులో పుట్టి, మహారాష్ట్రలో పెరిగి బిహార్ రాష్ట్రం లో రాజకీయ జీవితం కొనసాగించి.. డిల్లీనుండి దేశం మొత్తం గర్వపడేలా అనేక నిర్ణయాలు చేసిన జార్జ్ ఫెర్నాండెజ్ కాంగ్రెస్ నిందలకు కుంగిపోయారు.. రాజకీయాలు ఇక చాలు అనుకునేంతలోనే అల్జీమర్స్ అనే (మరుపు-తనెవరో కూడా మరిచిపోయే రోగం) వ్యాధిన పడ్డారు.. మంచిదే.. తనకు జరిగిన అవమానలను మరవడమే ఆయనకు చివరన మంచానపడినా... ఏమీ ఇవ్వని దేశం కనీసం చివరన మరచిపోయే వ్యాధిని ప్రసాదించి ప్రశాంతంగా చిన్న గదిలో గడిపేలా చేసింది. తండ్రికి ఇష్టం కాలేదు. పార్టీకి ఇష్టం కాలేదు.. చివరన కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు నిందలతో చాలామంది అభిమానులనూ దూరం చేసుకున్నారు.. అయితే ఆ వ్యక్తిత్వం తెలిసిన నాలాంటి వ్యక్తులకు ఆయనెప్పుడూ గొప్ప నాయకుడే.. మహనీయుడే. 29.01.2019న తన ఇంటి చిన్న గదిలోనే వయసురీత్యా వచ్చిన వ్యాధులు, స్వైన్ ఫ్లూ వ్యాధిసోకడం తో... చాలు చాలికచాలని తమ 88వ ఏట తుది శ్వాస విడిచారు.. జార్జ్ ఫెర్నాండెజ్.

సర్. నేను సామాన్యుణ్ణి. మీకేదైనా సేవచేద్దామన్నా స్వీకరించని ఉన్నత మనస్తత్వంతో జీవించారు మీరు.. నా కంట్లోంచి రాలే చిన్ని చిన్న కన్నీటిబొట్లే మీకు నేఇచ్చే నివాళి..

స్యాల్యూట్ సర్. జార్జ్ ఫెర్నాండెజ్ సర్. అటల్ బిహారీ వాజపేయి, అబ్దుల్ కలాం మరియు మీరు ముగ్గురూ త్రిమూర్తులు అమర్.. అక్బర్.. ఆంథోని..లు సర్ మీరు.. మళ్ళీ మీరు ముగ్గురూ ఒకేరోజు మనదేశంలోనే పుట్టాలి. మీకు మరో జన్మలోనైనా ఈదేశం తగిన గౌరవం ఇస్తుంది.. నా దేశం మహోన్నత భారతదేశం.

## బ్రేక్‌ఫాస్ట్‌లో పొరపాటున కూడా ఈ ఆహారాలు తినకండి



ప్రస్తుత కాలంలో పని బిజీలో పడి.. ఎవరూ ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపడం లేదు.. జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం.. పలు అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. అయితే, ఉదయం ఎంత బాగా ప్రారంభమైతే మీ రోజు అంత మెరుగ్గా ఉంటుంది. అంటే.. అల్పాహారం విషయంలో మాత్రం అస్సలు లైట్ తీసుకోవద్దంటున్నారు.

అల్పాహారంలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వును మాత్రమే తీసుకోవాలి. అయితే కొంత జాగ్రత్త కూడా అవసరం. అల్పాహారంలో ఏవి పడితే అవి తింటే.. ఆరోగ్యం పాడవుతుంది. ముఖ్యంగా బ్రేక్‌ఫాస్ట్‌లో కొన్ని పదార్థాలు తీసుకోకూడదు.

గత కొన్ని సంవత్సరాలుగా అల్పాహారం సమయంలో తృణధాన్యాలకు సంబంధించిన బ్రెడ్ లు తినే ధోరణి చాలా పెరిగింది. అయితే ఇవి ప్రాసెస్ చేసి తయారు చేయబడినందున ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. అందులో తృణ ధాన్యాల పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది.. చక్కెర పరిమాణం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, ఇది మధుమేహం, ఊబకాయం, గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.

ఉదయం పూట పండ్లు, వాటి రసాలను తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని భావిస్తారు. అయితే కొందరు మార్కెట్‌లో లభించే ప్యాక్ చేసిన పండ్ల రసాలను తీసుకుంటారు. ప్యాక్ చేసిన జ్యూస్‌లలో అధిక మొత్తంలో ప్రిజర్వేటివ్‌లు, షుగర్ ఉంటాయి. ఇవి మన ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి కావున ఈ అలవాటును మార్చుకోండి..

ఈ రోజుల్లో బ్రేక్‌ఫాస్ట్‌లో పెరుగుకు బదులుగా రుచిగల పెరుగులను తినే ట్రెండ్ చాలా పెరిగింది. అయితే ఈ ఫుడ్ ఐటమ్‌లో షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. అందుకే ఉదయం పూట దీనిని తినకూడదు.

## చర్మం చాలా జిడ్డుగా ఉందా? అయితే ఈ ఆయుర్వేద చిట్కాలను ప్రయత్నించండి



ఒక్కొక్కరికి ఒక్కో రకమైన చర్మం ఉంటుంది. కొందరికి డ్రై స్కిన్, కొందరికి ఆయిల్ స్కిన్ మరియు చాలా మంది చాలా సెన్సిటివ్ స్కిన్ కలిగి ఉంటారు. ముఖ్యంగా అన్ని కాలాల్లో కొంతమందికి జిడ్డు చర్మం సమస్యగా ఉంటుంది.

ముఖ్యంగా వేసవిలో మీ చర్మం లేదా చర్మం జిడ్డుగా ఉండటమే కాకుండా వేసవిలో ఎక్కువగా చెమట పట్టడం వల్ల కూడా చాలా సమస్యలు వస్తాయి. కానీ చింతించకండి. ఎలాంటి రసాయనాలు వాడకుండా ఇంట్లోనే ఆయుర్వేద ఉత్పత్తులను ఉపయోగించి మీ చర్మాన్ని సంరక్షించుకోవచ్చు.

**చందనం/గంధం పొడి:**

అర చెంచా గంధపు పొడిని నీళ్లలో కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి పది నిమిషాల తర్వాత కడిగేయాలి. జిడ్డు చర్మానికి ఇది చక్కటి పరిష్కారం. అంతేకాకుండా, మొటిమలు, డార్క్ సర్కిల్ అన్ని సమస్యలు కూడా తొలగిపోతాయి.

**గోధుమ పిండి, నిమ్మరసం:**

గోధుమ పిండి, పసుపు మరియు నిమ్మరసం కలపండి. నిమ్మరసానికి బదులుగా పెరుగు కలుపుకోవచ్చు. దీన్ని ఫేస్ ప్యాక్ లాగా మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి. దీన్ని ముఖానికి, మెడకు పట్టించి పదినిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే ముఖం కాంతివంతంగా మారి జిడ్డు చర్మం తొలగిపోతుంది. గోధుమ పిండికి బదులుగా కడ్లీ పిండిని కూడా ఉపయోగించవచ్చు. చిక్‌పా పిండి కూడా జిడ్డుగల చర్మానికి అద్భుతమైన చికిత్స, కానీ కొంతమందికి, చిక్‌పా పిండిని ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారుతుంది. కాబట్టి ముందుగా వేరుశెనగ పిండి మీ చర్మానికి సరిపోతుందో లేదో చెక్ చేసుకోండి.

**పాలు:** జిడ్డు చర్మానికి పాలను అప్లై చేయడం వల్ల మరిన్ని సమస్యలు వస్తాయని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది తప్పు, పాలు యొక్క క్లెన్సర్ లక్షణం ముఖం యొక్క చర్మాన్ని లోతుగా రక్షిస్తుంది మరియు చర్మంలోని ఆయిల్ కంటెంట్‌ను కూడా తొలగిస్తుంది. ఇది చర్మం పొడిబారకుండా కూడా చేస్తుంది. పాలతో ముఖాన్ని కడుక్కోవడం వల్ల చర్మంలోని రంధ్రాలు సెబమ్ లేదా ఆయిల్‌తో మూసుకుపోకుండా నిరోధించవచ్చు.

తేనె దాదాపు ప్రతి ఒక్కరి ఇంట్లో నెయ్యి ఉంటుంది. ఇది జిడ్డు మరియు పొడి చర్మానికి రక్షణను అందిస్తుంది. చర్మం యొక్క ఉత్తమ సహజ మాయిశ్చరైజర్ లాగా పనిచేస్తుంది. తేనెను సన్నగా ముఖానికి రాసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేస్తే ముఖంలో మెరుపు పెరగడమే కాకుండా వయసు పైబడిన మచ్చలు కూడా తొలగిపోతాయి.

ముల్తానీ మిట్టి ముల్తానీ మిట్టి జిడ్డు చర్మానికి ఉత్తమమైన ఔషధం. ముల్తానీ మిట్టి అన్ని రకాల చర్మాలకు చికిత్స చేయగలదు, జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ముల్తానీ మిట్టిని ఒక గిన్నెలో వేసి అవసరమైనంత రోజ్ వాటర్ వేసి పేస్ట్ లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని ముఖం, మెడపై రాసి ఆరిపోయే వరకు అలాగే ఉంచాలి. తర్వాత కడగాలి. ఇలా రెగ్యులర్ గా చేస్తే జిడ్డు చర్మం పోయి హెల్తీ గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం అవుతుంది.

కలబంద సహజసిద్ధమైన అలోవెరా జెల్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల జిడ్డు చర్మం తొలగిపోవడమే కాకుండా ముఖంలో మెరుపు పెరుగుతుంది. ముఖంపై వృద్ధాప్య గుర్తులను నివారిస్తుంది. రాత్రి పడుకునే ముందు అలోవెరా జెల్ ను ముఖానికి రాసుకుంటే చాలా మంచిది.

## ఎండాకాలమైనా సరే.. ఈ పండ్లను ఫ్రిజ్‌లో పెట్టొద్దు



పండ్లలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఇవి సరైన విధంగా పండినవి తింటేనే పోషకాలన్నీ అందుతాయి. వాటి స్వభావాన్ని మారిస్తే పోషకాలు కూడా నశిస్తాయి. వాటిని తింటే అలానే తింటే ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే, పండ్లని చల్లబరిచి తినకూడదు.

**జామపండ్లు..** వేడిని తట్టుకుని పెరిగే పండ్లలో జామపండ్లు కూడా ఉన్నాయి. ఈ పండ్లు చలిని తట్టుకోలేవు. చలిలో నీటిశాతాన్ని పూర్తిగా పీల్చుకుంటాయి. దీంతో రుచి పాడవుతాయి. వీలైనంత వరకూ జామపండ్లని రూమ్ టెంపరేచర్‌లోనే ఉంచాలి.

**పనసపండు తింటే కలిగే లాభాలు..**

**పనస..** జాక్ ఫ్రూట్ కూడా సమ్మర్ సీజనల్ ఫ్రూట్. ఇవి ఎండల్లోనే మంచిగా పండుతాయి. అలాంటి పండ్లని ఫ్రిజ్‌లో ఉంచితే వాటి టేస్ట్ అన్నీ తగ్గుతాయి. కాబట్టి, వీటిని రూమ్ టెంపరేచర్‌లోనే తినడం మంచిది.

**అరటిపండ్లు..** అరటిపండ్లని ఎప్పుడు కూడా ఫ్రిజ్‌లో పెట్టొద్దు. అలా ఉంచితే పండు కుళ్ళిపోయినట్లుగా అవుతాయి. కాబట్టి, అరటిపండ్లని కాస్తా పక్వానికి రాగానే రూమ్ టెంపరేచర్‌లో ఉంచడం మంచిది.

**మామిడిపండ్లు..** మామిడిపండ్లు బయటని పెడితే చర్మం ముడుచుకుపోతుంది. కాబట్టి, ఫ్రిజ్‌లో పెడతారు. కానీ, అసలు చేస్తే రుచి తగ్గుతాయి. కాబట్టి, ఫ్రిజ్‌లో పెట్టకుండా.. ఓ గాలి తగిలే కంటెయినర్‌లో పెట్టి చీకటి ప్రదేశంలో పండించడం మంచిది.

**వీటిని మరువొద్దు..** అదే విధంగా, కట్ చేసిన పండ్లని కూడా ఫ్రిజ్‌లో పెట్టి తినొద్దు. దీంతో పాటు వీటిని మరీ పచ్చిగా తినొద్దు. మరీ పండ్లలా మారేవరకూ ఉంచొద్దు. వాటిని సరైన విధంగానే తినాలని గుర్తుపెట్టుకోండి.

## కష్టపడకుండా ఇలా బరువు తగ్గండి



బరువు తగ్గాలంటే చాలా కష్టపడాలి. జిమ్‌లో గంటలు గంటలు గడిపి కార్డియో చేస్తేనో లేక రోజుకు 3 నుంచి ఐదు కిలోమీటర్లు తక్కువ స్పీడ్‌లో జాగింగ్ చేస్తేనో బరువు తొందరగా తగ్గే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయ్. మీకు ఎలాంటి శ్రమ లేకుండా సులభంగా బరువు తగ్గేలా మేము మీకు కొన్ని చిట్కాలను అందిస్తాము. పనులతో బిజీగా ఉన్నవారు లేక ఎక్కువగా ఫిజికల్ వ్యాయామం చేయలేము అనుకున్నవారు ఈ పద్ధతులను పాటించవచ్చు.

**ఒత్తిడిని తగ్గించుకోవాలి:** మానసిక ఒత్తిడి ఎక్కువ కావడం వల్ల ఏమి తింటున్నారనే దానిపై అదుపు వుండదు. తోచినది తినడం, సమయపాలన లేకుండా భోజనం చేయడం వల్ల బరువు సులభంగా పెరుగుతారు. కాబట్టి ఒత్తిడిని తగ్గించుకుంటే అది పరోక్షంగా బరువు తగ్గడానికి దోహదపడుతుంది. మెడిటేషన్, ప్రాణాయామాలు చేయడం, బరువు తగ్గాలని చిన్న చిన్న టార్గెట్స్ పెట్టుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గుతారు.

**స్నాక్స్ ఆపివేయండి:** చిప్స్, బిస్కెట్స్, చాక్లెట్లు లాంటి చిరుతిళ్లను, స్నాక్స్‌ను కొంత కాలంపాటు తగ్గించాలి. వాటికి బదులుగా పల్లీలు, పాప్‌కార్న్, మెలకలు, చెనగలు తింటే శరీరానికి కావలసిన పోషకాలు అందడమే కాకుండా బరువు తగ్గుతారు.

**కూరగాయలు, పళ్లు :** కొవ్వు ఎక్కువగా ఉన్న మాంసం, కొన్ని పాల పదార్థాలను తగ్గించి ఫైబర్ ఎక్కువగా ఉన్న కూరగాయలు, పోషకాలున్న పళ్లను తినడం ప్రారంభించాలి. పళ్లలో తక్కువ క్యాలరీలతో ఎక్కువ పోషకాలుంటాయ్. పళ్లు, కూరగాయలతో జీర్ణసమస్య కూడా ఎక్కువ కాకుండా వుంటుంది.

**కూల్‌డ్రింకులు తగ్గించాలి:** ఈ ఎండాకాలంలో గోలిసోడా, థంప్సప్ లాంటి కూల్‌డ్రింక్స్ తీసుకోకపోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో కార్బన్ మాత్రమే కాదు బరువు పెరగడానికి కారణమయ్యే చెక్కర పదార్థాలు కూడా వుంటాయ్. వీటికి బదులుగా హెర్బల్ టీలు, గ్రీన్ టీలు, రోరువెచ్చని నీటిలో తేనె నిమ్మరసం లాంటి పానియాలను చేసుకొని తాగాలి.

**కంటినిండా నిద్రపోవడం:** ప్రతీ రోజూ కంటి నిండా నిద్రపోయినప్పుడు మాత్రమే బరువు పెరిగే సమస్యలు తలెత్తవు. లేకుంటే హార్మోన్ పని తీరుల్లో మార్పు వచ్చి ఆకలిని పెంచుతుంది. తక్కువగా నిద్రపోవడం, ఆకలి ఎక్కువ కావడం వల్ల ఎక్కువగా తిన్నప్పుడు సులభంగా బరువు పెరుగుతారు.

**ప్రొటీన్ ఆహారం:** ప్రొటీన్ కంటెంట్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. కొవ్వు తక్కువగా ఉన్న పాటీన్ పదార్థాలను మాత్రమే తినాలి. రెడ్‌మీట్‌లో కొవ్వు ఎక్కువగా వుంటుంది. అది కాకుండా చికెన్, చేపలు, చెనగలు లాంటి కొవ్వు తక్కువగా ఉన్న వాటిని తీసుకోవాలి.

**హైడ్రేటెడ్:** ఎండాకాలంలో మాత్రమే కాదు అన్ని సీజన్లలో ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉండాలి. రోజుకు కనీసం 8 గ్లాసుల మంచి నీరును తాగాలి. నీళ్లు ఎక్కువ తాగడం వల్ల ఆకలి తక్కువగా అయి బరువును పరోక్షంగా తగ్గేందుకు దోహదపడుతుంది. ఉదయం లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా తేనె, కొద్దిగా నిమ్మరసం పిండుకొని కలుపుకొని తాగిగే 15 రోజుల్లో పొట్ట చుట్టూ కొవ్వు తగ్గడం స్టార్ట్ అవుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తేనె తొలగిస్తుంది. టమాట, దోసకీరలు, పుచ్చపండ్లు తినడం వల్ల కూడా శరీరం హైడ్రేటెడ్‌గా వుంటుంది.

కష్టపడకుండా ఏదీ రాదు అనేది పాత సామెత కానీ ఇక్కడ మీరు మీ శరీరానికి ఎక్కువ శ్రమ ఇవ్వాల్సిన అవసరం లేదు. డైట్‌ను పైన చెప్పిన విధంగా పాటిస్తే మీరు అతి తక్కువ సమయంలో సులభంగా బరువు తగ్గుతారు.

## గ్రీన్ యాపిల్స్‌తో డబుల్ బెనిఫిట్స్



యాపిల్ ఎన్నో పోషకాలు, ప్రొటిన్లకు మూలం. అందుకే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని చెబుతారు ఆరోగ్య నిపుణులు. అందరూ ఎక్కువగా రెడ్ యాపిల్ తింటారు. కానీ గ్రీన్ యాపిల్ వల్ల కూడా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయ్. గ్రీన్ యాపిల్‌లో కాల్షియం, ఐరన్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న కారణంగా పలు వ్యాధులను దూరం చేస్తాయి.

**ఎముకలను దృఢంగా చేస్తాయి:** గ్రీన్ యాపిల్స్ లో క్యాల్షియం మంచి మొత్తంలో ఉన్న కారణంగా ఎముకల ఆరోగ్యానికి కాపాడుతుంది. ఎముకలు బలహీనతో బాధపడేవారు ప్రతిరోజూ గ్రీన్ యాపిల్ తినవచ్చు.

**కాలేయాన్ని బలోపేతం చేస్తాయి:** గ్రీన్ యాపిల్స్‌లో ఉండే పోషకాలు కాలేయాన్ని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. గ్రీన్ యాపిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ వల్ల జీర్ణక్రియకు మేలు చేస్తాయి.

జీర్ణక్రియలో ప్రయోజనకరంగా ఉంటుంది: గ్రీన్ యాపిల్ జీర్ణక్రియకు చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు చాలా మేలు చేస్తుంది. గ్రీన్ యాపిల్ తినడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది.

బరువు తగ్గవచ్చు: గ్రీన్ యాపిల్స్ లో ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. గ్రీన్ యాపిల్ రోజూ తింటే బరువు తగ్గవచ్చు.

**కంటి చూపును పెంచుతాయి:** గ్రీన్ యాపిల్ లో విటమిన్ ఎ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. ఇది కళ్లకు మేలు చేయడంలో ఉపయోగపడుతుంది. ఆపిల్ కంటి చూపును పెంచడంలో ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొంటున్నారు వైద్యులు.

**ఊపిరితిత్తులకు మేలు చేస్తాయి:** గ్రీన్ యాపిల్ వినియోగం ఊపిరితిత్తులకు మేలు చేస్తుంది. దీన్ని తినడం వల్ల ఊపిరితిత్తుల పని తీరును బలోపేతం చేసి.శ్వాస సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

## పుట్టగొడుగులతో మధుమేహాన్ని నివారించవచ్చు!

మారుతున్న జీవనశైలి వల్ల ప్రజలు అనేక సమస్యల బారిన పడుతున్నారు. రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం వంటి సమస్యలు నేటి కాలంలో సర్వసాధారణమైపోయాయి. మధుమేహం అటువంటి వ్యాధి, దీనిలో అనేక ఆహార పదార్థాలను నివారించమని సలహా ఇస్తారు. డయాబెటిక్ రోగులకు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే ఆహారాన్ని తినకూడదని వైద్యులు సూచిస్తున్నారు. దీనివల్ల మధుమేహం సమస్య పెరుగుతుంది. అందుకే చాలా మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహార పదార్థాల విషయంలో అయోమయంలో ఉంటారు. ఎలాంటి ఆహారం ఎంచుకోవాలో అర్థం కాదు.

డయాబెటిక్ రోగులు వారి ఆహారంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని చేర్చుకోవాలి. ఇటువంటి ఆహారాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిక్ రోగులకు పుట్టగొడుగుల వినియోగం సరైనదా కాదా అనేది ఇప్పుడు ప్రశ్న.

డయాబెటిస్‌ను నివారించడానికి మరియు నియంత్రించడానికి పుట్టగొడుగులు ఉత్తమమైన ఆహారాలలో ఒకటి. అవును, పుట్టగొడుగులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహాన్ని నివారించవచ్చు మరియు బరువు నియంత్రణ, జీర్ణక్రియ, గుండె సమస్యలతో సహా అనేక ఆరోగ్య పరిస్థితులకు పుట్టగొడుగులు మాత్రమే పరిష్కారం.

పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆరోగ్యకరమైన శరీరానికి మేలు చేసే ఇలాంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉందా లేదా? మా నిపుణుల అభిప్రాయం ప్రకారం, డయాబెటిక్ రోగులకు పుట్టగొడుగులు ప్రయోజనకరంగా ఉంటాయి. పుట్టగొడుగులు స్టార్చ్ లేనివి, ఇది రక్తంలో చక్కెర రోగులకు మంచిది. ఇది కాకుండా, ఫైబర్ ఇందులో కరుగుతుంది, ఇది మధుమేహ రోగులకు చాలా మంచిది.

అధిక పోషక విలువ పుట్టగొడుగులు వాటి గొప్ప పోషకాహార ప్రొఫైల్ కారణంగా చాలా ఆరోగ్యకరమైనవి. పుట్టగొడుగులలో 90% నీరు ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి మరియు కేలరీల నియంత్రణకు గొప్పది. ఇంకా, పుట్టగొడుగులు తక్కువ కొవ్వు, అధిక ప్రొటీన్ మరియు పోషకాలు అధికంగా ఉండే ఆహారం.

తక్కువ గ్లైసెమిక్ సూచిక పుట్టగొడుగులు తక్కువ GIని కలిగి ఉంటాయి అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. మధుమేహం కోసం ఆహారాన్ని ప్లాన్ చేస్తున్నప్పుడు, తక్కువ GI ఆహారాలు ఉంచబడతాయి ఎందుకంటే కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెరకు చెడ్డవి. పుట్టగొడుగులను తింటే పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉంటుంది.

గుండెకు మంచిది గుర్తుంచుకోండి, మీరు డయాబెటిక్ అయితే, మీకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. పుట్టగొడుగులలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు మరియు కొవ్వు తక్కువగా ఉండటం వల్ల గుండెకు మేలు చేస్తుంది. ఇది శరీరంలో కొవ్వు పేరుకుపోవడాన్ని అనుమతించదు, ఇది చివరికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, పుట్టగొడుగులు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్నాయని చెబుతారు. పుట్టగొడుగులు రక్తంలో చక్కెరను బాగా గ్రహించేలా చేస్తాయి, ఇది ఇన్సులిన్ నిరోధకతను కలుపుతుంది. మీ రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులను చేర్చుకోవడం వల్ల




మధుమేహం లేని వారిలో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు.

బరువు నిర్వహణ స్థూలకాయం మరియు మధుమేహం పరస్పర సంబంధం కలిగి ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు బరువు పెరిగే అవకాశం ఉంది. మీకు ఒకటి ఉన్నప్పటికీ, మీకు మరొక సమస్య ఉండవచ్చు. అందువల్ల, మధుమేహం నివారణ మరియు నిర్వహణకు బరువు నిర్వహణ చాలా ముఖ్యం. పుట్టగొడుగులలో కేలరీలు మరియు కొవ్వు తక్కువగా ఉంటాయి కానీ ప్రొటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. పుట్టగొడుగులను తినడం వల్ల రోజంతా మీ శక్తి స్థాయిలను పెంచుకోవచ్చు.

జీవక్రియ సమస్యలను తగ్గిస్తుంది పుట్టగొడుగులు జీవక్రియ రుగ్మతలు మరియు అధిక రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఇది అదనపు కొవ్వును కాల్చడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. పుట్టగొడుగుల వినియోగం మధుమేహంతో సంబంధం ఉన్న అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్రమరహిత రక్తంలో చక్కెర స్థాయిలు సమస్యాత్మకంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటానికి సరైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. చివరగా మధుమేహాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మరియు నియంత్రణలో ఉంచుకోవడం అవసరం.

## రక్తాన్ని శుద్ధి చేసే గోంగూర పచ్చడి



గోంగూరలో ఐరన్, క్యాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ గోంగూర తీసుకుంటే జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, ఆయాసం తుమ్ములతో ఇబ్బంది పడేవారు గోంగూరను ఏదోవిధంగా... అంటే ఆహారంగానో లేక ఔషధంగానో పుచ్చుకుంటే స్వస్థత చిక్కుతుంది.

రేచీకటికి రాత్రిపూట సరిగా చూపు కనపడక పోవటం అనే నేత్ర రోగం లేదా దృష్టిదోషంతో బాధపడేవారు భోజనంలో ఆకుకూరగానో, పచ్చడిగానో, ఊరగాయగానో గోంగూర వాడితే కొంతమేరకు మంచి ఫలితం ఉంటుంది. అలాగే గోంగూర రక్తాన్ని శుద్ధి చేస్తుంది. గోంగూరను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో రకాల విటమిన్స్, మినరల్స్ అందుతాయి. గోంగూరను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి బయటపడవచ్చు.

**గోంగూర పచ్చడికి కావలసిన పదార్థాలు**

గోంగూర - 2 కప్పులు, ధనియాలు - 1/2 టేబుల్ స్పూన్, కారం - 1/2 టేబుల్ స్పూన్, నూనె, ఉప్పు - అవసరమైనంత, ఆవాలు - 1/4 టేబుల్ స్పూన్.

**తయారీ విధానం:** శుభ్రం చేసుకున్న గోంగూరను కడాయి వేడయ్యాక అర టేబుల్ స్పూన్ నూనె వేసి నూనె వేడయ్యాక అందులో వేయాలి. అందులోనే ధనియాలు, కారం సరిపడా ఎండుమిర్చి, పచ్చిమిర్చి వేసుకోవాలి. బాగా వేగాక మిక్సీలో పచ్చడిలా గ్రైండ్ చేసుకోవాలి. ఈ పచ్చడికి మళ్లీ పోపు పెట్టి వేడి వేడి అన్నంలోకి తీసుకుంటే టేస్ట్ అదిరిపోతుంది.

# జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ సందడి చేసిన జీ తెలుగు 19వ వార్షికోత్సవ వేడుక జీ మహోత్సవం, ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2023 తెలుగు టెలివిజన్ పరిశ్రమలో ప్రేక్షకులకు వినోదం పంచుతూ అగ్రగామిగా నిలుస్తున్న ఛానళ్లలో ఒకటి జీ తెలుగు. ఆసక్తికరమైన కథలతో, ఆకట్టుకునే కథనాలతో సాగుతున్న సీరియల్స్తో పాటు భిన్నమైన కాన్సెప్ట్తో రూపొందుతున్న రియాలిటీ షోలు, ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు ఎనలేని వినోదాన్ని పంచుతున్న జీ తెలుగు విజయవంతంగా 19వ సంవత్సరాలు పూర్తి చేసుకుంది. సరికొత్త కార్యక్రమాలతో అన్ని వయసుల ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా సాగుతున్న జీ తెలుగు 19 వసంతాల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు టెలివిజన్ చరిత్రలో నూతన ఒరవడి సృష్టిస్తూ విజయపథంలో సాగుతున్న జీ తెలుగు19వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం జీ మహోత్సవం మే 19న సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే!

తెలుగు ప్రేక్షకుల నుంచి అశేష ఆదరణ పొందుతూ విజయపథాన కొనసాగుతున్న జీ తెలుగు 19వ వార్షికోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈ వేడుకలో జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొన్నారు. జీ తెలుగు 19 ఏళ్ల ప్రయాణం గురించి యాంకర్లు రవి, సిరి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సరదాగా సాగిన ఈవేడుకలో జూనియర్-సీనియర్ల మధ్య జరిగిన పోటీ ఆద్యంతం అలరిస్తుంది. సీనియర్ జట్టుకి జయప్రద, జూనియర్ జట్టుకి రమ్యకృష్ణ నాయకత్వం వహించారు. ఈ ఇద్దరి గ్రాండ్ ఎంట్రీతో ఘనంగా మొదలైన పోటీడ్రామా జూనియర్స్ అంత్యాక్షరి స్కిట్, 1980, 1990 దశకాల్లోని హీరో హీరోయిన్ల గెటప్లతో సాగిన ప్రదర్శనలతో ఆసక్తికరంగా సాగింది. టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ సర్ప్రైజ్ ఎంట్రీ జూనియర్ టీమ్లో మరింత ఉత్సాహం నింపింది. ఈవేదికపై డ్రామా జూనియర్స్ పిల్లల అద్భుత ప్రదర్శనతో కె.విశ్వనాథ్, చంద్రమోహన్, శరత్ బాబు వంటి తెలుగు సినిమా దిగ్గజ కళాకారులకు నివాళులు అర్పించారు. అనంతరం నటి జయప్రద, రమ్యకృష్ణ వారితో తమ వ్యక్తిగత జ్ఞాపకాలను పంచుకోవడంతో పాటు సినీపరిశ్రమలో వారు పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు.

సరదా సాయంకాలాన్ని మరింత వినోదంగా మారుస్తూ జూనియర్స్, సీనియర్స్ బృందం తల్లీ కొడుకులు, అక్కా చెల్లెళ్ల బంధాలను ప్రతిబింబించే అద్భుత ప్రదర్శనతో అలరించారు. రమ్యకృష్ణ నటించిన పాపులర్ చిత్రం అమ్మోరును జూనియర్ టీం రీక్రియేట్చేసింది. యష్మి, ఇతర జూనియర్ టీం సభ్యులు రమ్యకృష్ణ జీవిత ప్రయాణాన్ని వర్ణించే ప్రదర్శనతో అబ్బురపరిచారు. 80, 90, వర్తమానాల్లో ఆల్ టైమ్ ఫేవరెట్హిట్స్ అయిన ప్రముఖ జీ తెలుగు షో సరిగమపలోని పాటలను సీనియర్లు, జూనియర్లు ఆలపించారు. వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం పాత, కొత్త, గతం, వర్తమానాన్ని ఏకతాటిపైకి తెచ్చింది. ఈ వేడుక జీ తెలుగు 19 సవంవత్సరాల విజయవంతమైన ప్రయాణానికి ప్రతీకగా నిలిచింది.

# ఓర్వలేని తనంతోనే వైసిపి దాడులకు దిగుతుంది : గండి బాబ్జీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓర్వలేని తనంతోనే వైసిపి దాడులకు దిగుతుంది అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ అన్నారు బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాబ్జి మాట్లాడుతూ తిరుపతి లో టిడిపి అభ్యర్థి పులివర్తి నాని పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం అని అన్నారు. చెవిరెడ్డి కొడుకు చేసిన దౌర్జన్యం ప్రజాస్వామ్యానికే మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు ఓర్వలేనితనంతో దాడులకు దిగడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి అని అన్నారు.

ఎస్.కోటలో ఓ వైసిపి నాయకుడు కొడుకు చంద్రబాబు నాయుడు కోసం ఓటు వేయడానికి బెంగళూరు నుంచి వచ్చారు అని చెప్పారు.

జగన్ మరోసారి సిఎమ్ అయితే రాష్ట్రానికి జరిగే ముప్పేనని అన్నారు.

గ్రహించామని చెప్పడం వాస్తవ పరిస్థితులను తేటతెల్లం చేసింది అని తెలిపారు. జగన్ తనకు వచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్నారని అన్నారు. వనరులను దోచుకున్నారు దానికి ఫలితం అనుభవిస్తారు.

ఉత్తరాంధ్ర ప్రజలకు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చుకుంటాము అని చెప్పారు సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గొంప సత్యనారాయణ జిల్లా మీడియా కోఆర్డినేటర్ కె.గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# కర్మఫలమే జన్మ

ఒక శరీరంతో చేసిన పాప పుణ్యాలు అదే శరీరంతో అనుభవించటం లేదు. మరో శరీరంతో అనుభవిస్తున్నారు.

ఒకరు ఈ జన్మలో ఎన్ని పాపాలు చేసినా పూర్వ జన్మ పుణ్యం వల్ల సుఖాలను అనుభవిస్తూ ఉంటాడు.

అతడు ఈ జన్మలో ఎన్ని పుణ్యాలు చేస్తున్నా, పూర్వ జన్మలో చేసిన పాప ఫలితం ఈ జన్మలో అనుభవిస్తూంటాడు.

ఇదే పునర్జన్మలున్నాయన్న దాన్ని తెలుపుతుంది.

జీవుడు తన జీవ పరిణామదశలో అనేక జన్మలెత్తుతూ ఉంటాడు. మానవ జన్మలలో స్త్రీగాను, పురుషునిగాను జన్మిస్తుంటాడు.

ఇక జంతు జన్మల్లో పశు పక్ష్యాది జన్మలు కూడా ఎత్తవచ్చును. కర్మ ఫలితాలను బట్టి చర్యకు ప్రతిచర్యగా ఈ జన్మలు ఏర్పడుతుంటాయి.

ఆధునిక పరిభాషలో చెప్పాలంటే కిందటి జన్మ యాక్షన్కు రియాక్షనే ఈ జన్మ.

స్త్రీ జన్మ ఎ త్తితే వారికి సంబంధించిన ధర్మాలు, పురుషునిగా జన్మిస్తే ఆ ధర్మాలు ఆచరించాల్సి ఉంటుంది.

ఈ రెండు వర్గాల వారికి శారీరక ధర్మాలు కూడా వేరుగా ఉంటాయి. పునర్జన్మ అంటే సూక్ష్మ శరీరం కొనసాగుతూ స్థూల శరీరాన్ని మరల మరల తెచ్చుకోవడం.

'పునరపి జననం పునరపి మరణం' అనగా మళ్ళీ మళ్ళీ పుట్టడం, మళ్లీ మళ్ళీ మరణించడం.

పుణ్య కర్మల వల్ల సుఖాలు, పాపాల ఫలితంగా దుఃఖాలు వస్తాయన్న విషయం తెలిసిందే.

అయితే అందుకు విరుద్ధంగా పుణ్యం చేసేవారికి బాధలు, పాపాలు చేసే వారికి సుఖాలు కలగడం అక్కడక్కడ చూస్తుంటాం. పుట్టుకతో అంధుడైన వ్యక్తి, ఆగర్భ శ్రీమంతునిగా జన్మించిన వ్యక్తి ఆ జన్మలో ఎప్పుడు పుణ్యంగాని, పాపంగాని చేసి ఉండడు కదా అనే ప్రశ్న వస్తుంది. దానికి సమాధానం చెప్పేదే పునర్జన్మ సిద్ధాంతం.

'పూర్వ జన్మ కృతం పాపం వ్యాధి రూపేణ,' 'పూర్వ జన్మ కృతం పుణ్యం భోగరూపేణ' అంటారు.

అంటే పూర్వ జన్మలో చేసిన పాపం రోగ రూపంలోను, గత జన్మలో చేసిన పుణ్యం ఈ జన్మలో సుఖాలకు కారణమవుతుందని దీని అర్థం.

ఒక శరీరంతో చేసిన పాప పుణ్యాలు అదే శరీరంతో అనుభవించటం లేదు. మరో శరీరంతో అనుభవిస్తున్నారు.

ఒకరు ఈ జన్మలో ఎన్ని పాపాలు చేసినా పూర్వ జన్మ పుణ్యం వల్ల సుఖాలను అనుభవిస్తూఉంటాడు.

ఒకడు ఈ జన్మలో ఎన్ని పుణ్యాలు చేస్తున్నా, పూర్వ జన్మలో చేసిన పాప ఫలితం ఈ జన్మలో అనుభవిస్తూంటాడు.

ఇదే పునర్జన్మలున్నాయన్న దాన్ని తెలుపుతుంది.

పురాణేతిహాసాల్లోను పునర్జన్మల ప్రస్తావన ఉందిశ్%. అర్జునుడు కన్నప్పగాను, భీముడు మధ్వాచార్యులుగాను జన్మించారని చెప్పేవారున్నారు.

గజేంద్ర మోక్షం లోని గజేంద్రుడు గత జన్మలో ఒక మహారాజు. 3,4 సంవత్సరాల వయస్సు పిల్లలు పూర్వ జన్మ విషయాలను వెల్లడించిన సందర్భాలు ఉన్నాయి.

కర్మ సిద్ధాంతం, పునర్జన్మ సిద్ధాంతం తెలిసిన వాడు రాబోయే జన్మలలో మరింత సుఖ భోగాలుండేలాగున అనేక పుణ్య కార్యాలు చేయవచ్చును.

మనం చేసే ప్రతి పనిలోని (కర్మ) స్పంద నలు వాయు మండలంలో నిక్షిప్తమవుతాయి. వాయు మండలంలో బాధామయ స్పందనలు, ఆనందమయ స్పందనలు జనిస్తాయి. దుష్కర్మల వల్ల బాధలు జనిస్తాయి.

ఈరకంగా కర్మ ఫలితం చర్యకు ప్రతిచర్య రూపం దాలుస్తుంది.

క్షమాగుణం కలిగిన వారు కర్మ చక్రాన్ని ఆపగల శక్తి కలిగి ఉంటారు.

పుణ్య కర్మల చేత దేవతలుగా, మిశ్రమ కర్మలచేత మానవులుగా, పాప కర్మల చేత పశు పక్షి క్రిమి కీటకాదులుగా పుట్ట డం జరుగుతూంటుందనేది స్థూలంగా కర్మ సిద్ధాంతం.

కర్మ వల్లనే పుట్టడం, పెరగడం, మరణించడం జరుగుతోంది.

కర్మయే ఈ సృష్టికి కారణమని తెలుస్తోంది. పుణ్యకర్మలు చేసిన వారు దైవ గుణాలు, పాప కర్మలు చేసే వారు ఆసురీ గుణాలు కలిగి ఉంటారు.

మానవుడు పూర్వ జన్మల్లో చేసిన కర్మలు వ్యర్థం కావు.

దైవ గుణాలు సంసార బంధం నుంచి విడుదలకు హేతువు అవుతాయి.

అసురీ గుణాలు జనన మరణాలకు కారణమైన కర్మ బంధాన్ని పటిష్టం చేస్తుంటాయి.

ఒక జన్మలో ఒకరు ఒక విషయంలో పొందిన శిక్షణ మరు జన్మలో అతని గుణంగా రూపాంతరం చెందుతుంది.

**అసురీ గుణాలు:**

**కామం** : అన్ని రకాల దేహేంద్రియ భోగ సంబంధమైన కోరికలను కామం అంటారు.

**క్రోధం:** క్రోధం అంటే కోపం. దీని వల్ల మనిషి గొప్పతనం సన్నగిల్లుతుంది. బ్రతుకు దుర్భరమవుతుంది. విపరీతమైన కోపం వచ్చిన వానికి, పిచ్చి వానికి తేడా ఉండదు. ఆరోగ్యం క్షీణిస్తుంది.

**లోభం:** లోభం కలవాడు తనకు ఉన్న దానిని ఎవ్వరికీ ఇవ్వడానికి ఇష్టపడడు, అనగా అతనికి దాన గుణం ఉండదు.

**మోహం:** మోహం అంటే పుత్ర మిత్ర కళత్రాదులందు, ధన ధాన్య వస్తు వాహనాదుల పట్ల మిక్కుటమైన ప్రేమ. యుక్తాయుక్తాలు ఎరుగని చిత్త వృత్తి.

**మదం:** ఇది ఎనిమిది విధాలు. అవి కలం, బలం, ధనం, రూపం,: శీవ్వనం, విద్య, రాజ్యం, తపస్సు.

**మాత్సర్యం:** ఎందులోనైనా తన కంటె ఇతరులు ఎక్కువగా ఉండటాన్ని ఓర్వలేక పోవటమే మత్సరం.

**రాగము:** ఎదుట వారి ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా ఇతరులపై కలిగే ఇష్టం రాగం.

**ద్వేషం:** ఒకరు తనకు అపకారం చేశారని మరల వారికి అపకారం చేయాలనే చిత్త వృత్తి.

**ఈర్ష్య:** తనకు మాత్రమే కష్టాలు కలుగుతున్నాయని, ఇతరులకు ఎందుకు కలగటంలేదని వారిపై ఏర్పడే కోపమే ఈర్ష్య.

**అసూయ:** తనకు మాత్రమే సుఖం కలగాలని ఇతరులకు ఆ సుఖం రాకూడదనే చిత్తవృత్తి.

**దంభము:** తను చేసే పనులను ఇతరులు మెచ్చుకోవాలనే చిత్తవృత్తిని దంభము అంటారు.

**దర్పం:** నేను సర్వ విషయాల్లో సమర్థుడనని తనకు సాటి అయిన వాడు ఎక్కడా లేడని భావించే చిత్తవృత్తి (అదే గర్వం)

**అహంకారం:** అకారణంగా ఇతరులను శిక్షించాలనే తమో గుణం గల చిత్తవృత్తి గలవారిని అహంకారులు అంటారు.

ఆసురీ గుణాల్ని తొలగించేందుకు 'సాధన' చేయాలి. అప్పుడు ఆ అజ్ఞానం వీడుతుంది. 'సాధన'లకు గురువు సహకారం అవసరం. శాస్త్రాలు కూడా ఏది చేయాలో, ఏది చేయకూడదో నిర్దేశించాయి. ఇక్కడ శాస్త్ర ఆదేశా నుసారం కర్మ చేయాలి.

మనిషి మరణానంతరం జీవుడు ఏమౌతాడు? పునర్జన్మ వున్నదా

'పునర్జన్మ అనేది వున్నది' అని అంగీకరించడమే సనాతన ధర్మంయొక్క జీవగఱ్ఱ.

సనాతన ధర్మమునందు వున్నాను అంటే పునర్జన్మ సిద్ధాంతమును అంగీకరించాను అని అర్థం.

పునర్జన్మ సిద్ధాంతమును అంగీకరించాను అన్నదానికి గుర్తు ఏమిటంటే బొట్టుపెట్టుకున్నాను.

పునర్జన్మ అన్న మాటకి అర్థం జీవుడు ఈ శరీరాన్ని వదలి ఇంకొక శరీరంలోకి వెళ్తాడు.

శరీరం ఈశ్వరుడు ఎందుకు ఇస్తాడు అంటే చేసిన పాపాన్ని దుఃఖంగా, పుణ్యాన్ని సుఖంగా అనుభవించాలి.

శరీరం లేకపోతే పాప ఫలితం ఎలా అనుభవిస్తారు? ఎవరి కాలిమీదో కర్రెట్టి కొట్టాను. వాడు రెండేళ్ళు ఏడ్చాడు. ఇప్పుడు ఈ జన్మలో నాకు మోకాళ్ళ నొప్పులు వుండాలి. అప్పుడా పాపం మోకాళ్ళ నొప్పులుగా పోయింది. శరీరం వుంటే కదూ పోవడం.

గతజన్మలో ఏదో పుణ్యం చేశాను ఈ జన్మలో సుఖపడాలి. ఈ సుఖానికి పుణ్యం కారణం. దుఃఖానికి పాపం కారణం. వచ్చే జన్మలో సుఖపడాలి అనుకుంటే పాపం మానేయాలి.

ఒక విత్తనం వేసి ఇంకొక పంట కోయడం సాధ్యం కాదు. వరి విత్తనాలు వేసి మొక్కజొన్న కావాలంటే కుదరదు. చేసినవి పాపపు పనులు కావలసినవి సుఖాలు అంటే రావు. పుణ్యం చెయ్యి, సుఖాన్ని కోరుకో.

కాబట్టి పునర్జన్మ సిద్ధాంతం ఏం చేస్తుందంటే మనిషిని మనిషిగా బ్రతికేటట్లు చేస్తుంది.

కర్మ చేసే అధికారం మనిషికి ఒక్కడికే. మిగిలిన ప్రాణులకు లేదు. అందుకే మనిషియొక్క ప్రవర్తనని నియంత్రించేది ఏది అని అంటే పునర్జన్మ సిద్ధాంతం.

ఒకప్పుడు కామకోటి పీఠాధిపత్యం వహించిన చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారి దగ్గరికి విదేశాలనుంచి ఒక వనిత వచ్చింది. గడపకి అవతల ఆవిడ కూర్చుంది. లోపల మహాస్వామి అభిషేకం చేసి వున్నారు. ఆవిడ బయటినుంచి ఒక ప్రశ్న వేసింది. పునర్జన్మ వున్నది, దానికి కారణము చేసిన పాపపుణ్యములు కారణము అంటారు కదా సనాతనధర్మంలో! నిరూపించడానికి ఏదైనా ఆధారం వున్నదా? అని అడిగింది.

ఆయనేమీ మాట్లాడలేదు. ఒక అరగంట అయిపోయింది. ఆవిడ అలాగే నుంచుంది ఏమైనా చెప్తారేమో నని.

ఆయన ప్రక్కన వున్న అంతేవాసిని పిలిచి అన్నారు "ఈసందు చివరలో ఒక ప్రసూతి వైద్యశాల వుంది. ఈవిడని ఇవాళ మధ్యాహ్నం వెళ్ళమనండి. ఆ వైద్యశాలలో ఎన్ని గదులున్నాయి? ఏ ఏ గదిలో ఎవరు ప్రసవం కోసం వున్నారు? ఏ గదిలో వున్నవాళ్ళు ఏంచేసున్న వాళ్ళు? మరునాటి ఉదయంలోపల వాళ్ళకి మగపిల్లవాడు పుట్టాడా? ఆడపిల్ల పుట్టిందా? ఆ పిల్ల/పిల్లవాడు పుట్టినప్పుడు వాళ్ళెలా భావిస్తున్నారు. ఇవి వ్రాసుకొని నాదగ్గరికి రమ్మనండి జవాబు చెప్తాను" అన్నారు.

ఆవిడ మరునాడు వచ్చి ఏమీ అడగలేదు. మహాస్వామి వారికి కొంత దూరంలో నేలమీద పడి నమస్కారం చేసి "నాకర్థమైంది, పునర్జన్మ సిద్ధాంతం ఎంత సత్యమైనదో నాకు తెలిసిపోయింది. ఇక మీరు జవాబు చెప్పక్కరలేదు." అన్నది.

ఎలా? ఆవిడ అక్కడికి వెళ్ళి చూసింది. పది గదులున్నాయి. 8 గదులు మామూలువి. 2 గదులు ఏసి.

మళ్ళీ ఈ ఎనిమిది గదులలో నాలుగు స్పెషల్ రూమ్స్. నాలుగు మామూలువి. ఆవిడ మరునాటి ఉదయం వరకు పుట్టినటువంటి పిల్లలు, వాళ్ళ తల్లిదండ్రుల స్థితి సేకరించింది. ఒకరు జిల్లాకి అధికారి. ఏసి రూములో ఆయన భార్యకి మొట్టమొదటి సంతానం కొడుకు పుట్టాడు. కొన్ని వందలమంది వచ్చి జిల్లా అధికారికి చేతిలో పుష్పగుచ్ఛాలు పెట్టి పళ్ళు పెట్టి 'అయ్యా మీకు కంగ్రాచ్యులేషన్స్ అండీ మీకు కొడుకు పుట్టాడు' అంటున్నారు. ఇంకొకరికి సామాన్యమైన గదిలో ప్రసవమైనది, శస్త్రచికిత్స చేయవలసి వచ్చింది. వెయ్యి రూపాయలనుకున్నది పదివేలయింది. భర్త చూడడానికి రాలేదు ఎందుకంటే బిల్లు కట్టడానికి కావలసిన డబ్బు అప్పు చేసుకోవడానికి తిరుగుతున్నాడు. ఆయనకీ కొడుకే పుట్టాడు.

ఇంకొక ఆవిడకి ప్రసవానికి వేళయిపోయింది. ఆవిడ గది కూడా తీసుకోలేదు. వరండాలో బల్లమీద పడుకోబెట్టి పురుడు పోశారు. నాలుగిళ్ళల్లో పనిచేసుకొనేటటువంటి వ్యక్తి. పుట్టడానికి ముందే ఎక్కడ పుట్టడానికి అనువుగా వుంటుందో ఎంత భోగకరమైన ప్రదేశంలో పుట్టవచ్చో ముందే నిర్ణయమైపోయిందా? అంటే వాడు ఎంత భోగమనుభవించాలి అని నిర్ణయింపబడితే కదూ వాడికి తెలియకపోయినా వాడికి పిల్లవాడిగా వచ్చాడు. గతజన్మలో చేసుకున్నది లేకుండా ఇలా ఎలా పుట్టారు? అక్కడే పుట్టేటట్లు చేసినవాడు ఒకడున్నాడు. అలా చేసేటప్పుడు వాడి పుణ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అక్కడ పుట్టించాడు. వాడి పాపాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంకొక ఫలితాన్ని కూడా ఇస్తాడు. అందుకే ఆవిడ ఇక మాట్లాడలేదు. నాకు అర్థమైపోయింది ప్రసూతి కేంద్రానికి వెళితే పునర్జన్మ సిద్ధాంతం ఎంత గొప్పదో అని.

కాబట్టి పునర్జన్మ సిద్ధాంతం ప్రాణం.

మోక్షం కలడానికి భక్తితో అంటే ధార్మికమైనటువంటి జీవనాన్ని గడపగా గడపగా అనువైన సమయం చూసి పరమేశ్వరుడు యే కోరికా లేకుండా భక్తితో బ్రతుకుతున్నాడు గనుక చిత్తశుద్ధినిస్తాడు.

ఆ చిత్తశుద్ధికి పాత్రత అంటారు. నా దగ్గర ఆవుపాలు గోరువెచ్చటివి వున్నాయి. పాలు త్రాగడానికి మీరు ఒక గిన్నె పట్టారు. అది అపరిశుభ్రంగా వుంది. అటువంటి పాత్రలో నేను పాలు పోస్తానా? పాలు విరిగిపోతాయి. వేరేది తెచ్చుకోండి అందులో పోస్తాను అంటారు.

పాత్రత లేకుండా జ్ఞానమివ్వరు.

పాత్రత కలగాలంటే చేసిన పుణ్యానికి ఫలితాన్ని అడగకూడదు.

నేనొక పుణ్యం చేసి ఫలితం కావాలంటే సుఖం క్రింద ఇచ్చేస్తాడు. అయిపోయింది ఆ పుణ్యం అక్కడితో పోయింది.

ఒక పుణ్యం చేసి నాకేఫలితం అక్కరలేదు, సర్వం శ్రీ ఉమామహేశ్వర పరబ్రహ్మార్పణమస్తు-ఈశ్వరుడికే ధారపోశాను. పాపం అనుభవించేశాను. అనుభవించడానికి ఇప్పుడు పుణ్యం వుందా? లేదు. అనుభవించడానికి పాపం వుందా? లేదు. ఒకవేళ పాపం వున్నా చిత్తశుద్ధిని ఇస్తాడు. అది పాత్రత అంటారు. అందులో జ్ఞానధార కటాక్షిస్తాడు. జ్ఞానధార పోయగానే సంచితం తగలపడిపోతుంది. ఇక అనుభవించడానికి పాపంలేదు, పుణ్యం లేదు. పాపమూ, పుణ్యమూ లేని వాడికి ఇక శరీరమెందుకు? వాడు ఈశ్వరుడియందు ఐక్యమైపోతాడు. అదే మోక్షం.

బుద్ధుడు తిరిగి రాని విధంగా (పునర్జన్మ అంటూ లేని విధంగా ) గతించాడు కనుక ఆయన్ని సుగతుడనీ, తథాగతుడనీ కూడా పిలుస్తారు.

మనకు తెలియకుండానే కర్మలను చేస్తున్నాం. ఇది ప్రకృతి సిద్ధంగా వచ్చిన గుణం.

**త్రికరణములు:**

**3.పనిముట్లు**

1. మనస్సు, 2. వాక్కు , 3. శరీరం , వీటితోనే మనం అనుక్షణం ఏదో ఒక పని చేస్తూనే ఉన్నాం. ఇవన్నీ కర్మలే.

**ఇవి 2 రకాలు.**

1. బైటికి కనిపించేవి. 2. కనిపించనివి. వాక్కాయాలతో చేసే పనులు కనిపిస్తాయి. మనస్సు తో చేసే పనులు కనిపించవు.

**ఇవి మళ్లీ 2 రకాలు.**

పుణ్యకర్మలు. పాపకర్మలు. పుణ్యకర్మలవల్ల సుఖం, పాపకర్మల వల్ల దుఃఖం కల్గుతాయి.

కర్మ(పనులు) ముగిసిన తరువాత వాటిప్రభావం సూక్ష్మ శరీరం గా (మనోబుద్ధిచిత్యహంకారములు) ఏర్పడుతుంది. వీటిని కర్మవాసనలు అంటారు.

బాల్యం లోజరిగిన వాటిని ముసలితనం లో చెప్పడం, కొన్ని సార్లు గత జన్మ విషయాలు చెప్పడం వంటివన్నీ ఈ వాసనలే.

కర్మలను గురించి స్పష్టంగా తెలుసుకోవడం మేధావులకు కూడా సాధ్యం కాదు!

కర్మలను (పనులు) గురించి చక్కగా తెలుసుకున్నప్పుడే అశుభమైన సంసార వ్యామోహం నుండి బైటపడగలం.

కర్మను గురించి మాత్రమే కాకుండా అకర్మ, వికర్మలను గురించి కూడా తెలుసుకోవాలి.

స్థూలంగా కర్మ అకర్మ వికర్మలను గురించి తెలుసుకుందాం.

1. **కర్మ:** శాస్త్రవిహితమైనవే అంటే శాస్త్రము బోధించే కర్మలు.

2. **అకర్మ:** ఫలితం కోరకుండా అంటే అహంకార మమకారాలను వదలి చేసే పని. కర్తగా భోక్త గా ఏవిధమైన సంబంధం లేకుండా చేసే కర్మ. దీని వల్ల కర్మవాసనలు అంటవు.

3. **వికర్మ:** శాస్త్రము నిషేధించిన కర్మలు. పాప కర్మలు. అంతేకాకుండా ఒకరికి కర్మ వేరొకరికి వికర్మ కావచ్చు. (వర్ణాశ్రమ ధర్మాలనుబట్టి) అందరికీ వర్తించే వికర్మలూ ఉన్నాయి. అందుకే గీతలో కర్మసిద్ధాంతం అంత లోతుగా అధ్యయనం చేయబడినది.

**మరొక విధంగా కర్మ 3 రకాలు.**

1. సంచిత, 2. ప్రారబ్ధ, 3. ఆగామి.

1. **సంచితకర్మ:** ప్రతి జన్మలో కర్మ ఫలాన్ని నిల్వ చేసుకోవడం.

2. **ప్రారబ్ధం** : సంచితకర్మ లో కొంత భాగాన్ని అనుభవించడం.

3. **ఆగామి** : ఇప్పుడు చేస్తున్న కర్మ ఫలితం రాబోయే జన్మలో అనుభవించడానికి సంపాదించుకోడం.

మన ధ్యేయమంతా దీనిపై నే ఉండాలి. దీనిని బట్టి రాబోయే జన్మలో మన కష్టసుఖాలు నిర్ణయం చేయబడతాయి. మనం చేసే కర్మలలో గొప్పది అభ్యాసయోగమే. అందుకే అభ్యాసయోగికి మాత్రమే పునర్జన్మ లో ఉత్తమ మానవ జన్మ సిద్ధిస్తుంది.

కర్మ ఫలితం తప్పక అనుభవిచాల్సిందే. మరొక రకంగా కర్మ ఫలం నశించదు.

అందుకే జ్ఞాని కూడా కర్మలను మానకూడదు. అట్లే కర్మ ఫలం అనుభవించక తప్పదు.

**కర్మ సిద్ధాంతము** : మూడవ భాగము క్రియ ప్రతిక్రియ అనే శాస్త్రీయ విధానమే కర్మసిదాంతానికి మూలం దీన్ని ఒప్పుకోని వారు హేతువాదవిరోధులు.

కారణం ఇప్పుడు అనుభవించే వాటికి మూలం వెనుకటి కర్మలే అనడం తప్పు అన్నప్పుడు మరి అవెక్కడినుండి వచ్చినాయి ఊరకే శూన్యంనుండి ఊడిపడవుకదా.

దీన్ని తర్కశాస్త్రము 'అకృతాభ్యాగమం' అనే దోషంగా పేర్కొంటుంది అంటే చేయకుండానే ఫలితం పొందడం అన్నమాట విత్తుకు కారణం చెట్టు! అట్లే చెట్టు కు కారణం విత్తు!! అట్లే తండ్రి కారణం కొడుకు. మళ్ళీ ఆ కొడుకు తన కొడుకుకు కారణం అన్నమాట.

అందుకే జీవులు చేసే కర్మలు అంతటితోనే నశించవు మరొక రూపంగా మార్పు చందాల్సిందే దీన్ని కాదనడాన్ని"కృతవిప్రనాశము" అనే దోషము గా శాస్త్రం ఖండిస్తుంది. అంటే చేయబడిన కర్మ నశించడం అన్నమాట. పుణ్యకర్మలు ఎంత గొప్పవైతే అంత గొప్ప ఫలితాన్నిస్తాయి. అందుకే గీతలో వేదాధ్యయనము యజ్ఞదానతపస్సులు చేసేవారికన్నా అభ్యాసయోగి పొందే ఫలం గొప్పదని పేర్కొన్నారు ఎందుకంటే అభ్యాసయోగి చేసే ఏకాగ్రతారూపాభ్యాసయోగము సూక్షమైనది మరియు ప్రభావవంతమైనది. కేవలం మనస్సుతో మాత్రమే చేసే అభ్యాసయోగం లోకానికి ఎంతో అభ్యుదయాన్ని కల్గిస్తుంది. అందుకే అభ్యాసయోగికి మాత్రమే పునర్జన్మలో ఉత్తమ మానవజన్మ తప్పక కల్గుతుందని భగవంతుడు నొక్కి చెప్పినాడు.

# ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం హిందూస్థాన్ షిప్ యార్డ్‌లో చేపట్టాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం రక్షణరంగానికి అవసరమైన 5 ఫ్లీట్ సపోర్టు నౌకలను సుమారు 20వేలకోట్ల రూ.లతో నిర్మించడానికి విశాఖలో హిందూస్థాన్ షిప్‌యార్డుకు ఆర్డరు ఇచ్చింది. కానీ హిందూస్థాన్ షిప్‌యార్డు యాజమాన్యం ఇందులో 2 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం రాజకీయ ఒత్తిడితో ఎల్ అండ్ టికి ఇవ్వడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నరసింగరావు తెలిపారు. బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ జరిగింది. ఈ ప్రెస్‌మీట్‌లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎం.కుమార్ మంగళం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ షిప్‌యార్డుకు పూర్వవైభవం తెచ్చే వర్కు ఆర్డర్లు వచ్చినా వాటిని ప్రైవేట్ ఎల్ & టి కంపెనీకి నామినేషన్ బేసెస్‌లో అప్పగించడం ప్రమాదకరం. దేశంలో విశాఖ షిప్‌యార్డుకు సహజ సిద్ధమైన యార్డు మరియు డైడాక్‌లున్నాయి. గతంలో 7500 మంది పర్మినెంట్ స్కెపుణ్య కార్మికులు పనిచేసిన చరిత్ర ఉంది. 82 వసంతాలు పూర్తి చేసుకున్న మొట్ట మొదటి నౌక నిర్మాణ సంస్థ హిందూస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్. ఇప్పటికి సుమారు 200 పైబడి విభిన్న నౌకల నిర్మాణం చేసిన ఘనత షిప్‌యార్డ్‌కు ఉంది.



విశాఖ హిందూస్థాన్ షిప్‌యార్డును బలహీనపరిచే విధంగా చైర్మెన్ హేమంత్ ఖత్రీ నిర్ణయాలు చేయడం షిప్‌యార్డు అభివృద్ధికి ఆటంకం. క్రితం నెల డిఫెన్స్ సెక్రటరీ శ్రీ గిరిధర్ అరమనే షిప్‌యార్డ్ కు విచ్చేసిన సందర్భంగా కార్మికులు 5 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం చేపడతామని, ఆర్డర్లు ప్రైవేట్ వారికి ఇవ్వకుండా చైర్మన్‌ని ఆదేశించాలని కోరినా యాజమాన్యం, ప్రభుతం ఎల్ అండ్ టికి 2 నౌకల నిర్మాణం అప్పగించే చర్యలు చేపట్టడం గర్హనీయం. వెంటనే ఈ చర్యలు నిలుపుదల చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అంతే కాకుండా రెండు సంవత్సరాల క్రితమే స్లిప్‌వే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ. 5వేల కోట్లు బ్యాంక్ రుణాలు యాజమాన్యం తీసుకున్నది. కానీ, మౌలికసదుపాయాలు కల్పించే దిశగా నేటికి చర్యలు తీసుకోలేదు. కానీ, వడ్డీలు మాత్రం ప్రతీనెలా బ్యాంకులకు చెల్లిస్తున్నది. కావాలని ఎల్ అండ్ టికి ఐదు ఫ్లీట్ల నౌకల నిర్మాణం ఎల్ అండ్ టికి అప్పగించడానికి సిఎండి కుట్ర చేస్తున్నారు. గత 2 సంవత్సరాల నుండి ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదో సిఎండి సమాధానం చెప్పాలి.

నౌక నిర్మాణానికి అవసరమైన అన్ని తరగతుల ఉద్యోగులు, కార్మికులు, అధికారులు, టెక్నికల్, నాన్ టెక్నికల్ నియామకం చేపట్టాలి. ఈ మధ్య కాలంలో చేపట్టిన అధికారల నియామక విధానంలో మాజీ నేవీ అధికారుల నియామకం లో మేనేజర్ కేడరు చెప్పి ఎజిఎం, జిఎంల వేతనాలు చెల్లించే పద్ధతి కి స్వస్తి చెప్పాలని పలకాలి. ఇప్పటి చైర్మన్ హేమంత్ ఖత్రితో సహా అనేక మంది నిభంధనలకు విరుద్ధంగా గత చైర్మన్ శరత్ బాబు ఆధ్వర్యంలో అధిక మొత్తంలో జీతాలతో జరిగిన నియామకలపై కాగ్ తప్ప పట్టినా నేటికీ అదే విధంగా నియామకాలు జరపడాన్ని సిఐటియుగా ఖండిస్తూన్నాము. ఎటువంటి అవినీతికి, ఆశ్రితపక్ష పాతానికి ఆస్కారం లేకుండా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూన్నాము.

గత 20సంలలో షిప్‌యార్డ్‌కు వచ్చిన భారీ వర్క్ఆర్డర్‌ను షిప్‌యార్డు ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నదో సిఎండి సమాధానం చెప్పాలి. ఈ వర్క్ ఆర్డర్ల ఆధారంగా పూర్వ వైభవానికి పుంజుకునే అవకాశం షిప్‌యార్డుకు వచ్చింది. సిఎండి తీసుకొనే తప్పుడు నిర్ణయాల వలన షిప్‌యార్డు నాశనం అవుతుంది. ఈ నేపథ్యంలో ఎఫ్.ఎస్.ఎస్ 5 షిప్పులను, షిప్‌యార్డులోనే కట్టాలని, ఎల్ అండ్ టి, ఎస్.ఇ.డి.ఎస్ కొచ్చిన్ కు, అలాగే ఫిన్కాంటియరీ సంస్థకుకు ఇచ్చిన ఆర్డర్లు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

# ఈనెల 22,23 తేదీల్లో విశాఖలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 22,23 తేదీల్లో విశాఖపట్నంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్య కార్యదర్శి బివిఏ కృష్ణ మూర్తి తెలియజేశారు. విశాఖపట్నం ఆంధ్ర విశ్వ కళాపరిషత్ జూబ్లి ఆడిటోరియంలో ఈఅంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ జాతీయ స్థాయి వేడుకలను "ప్రణాళికలో భాగం అవ్వండి" అనే నినాదంతో నిర్వహించ నున్నట్టు ఆయన తెలిపారు.ఈ వేడుకల్లో జీవ వైవిధ్యానికి సంబంధించి ప్రముఖ వ్యక్తులు పాల్గొని జీవ వైవిధ్యం ఆవశ్యకత దాని పరిరక్షణకు మానవాళి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు వంటి అంశాలపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

అంతేగాక అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర బయో డైవర్సిటీ బోర్డు ఆధ్వర్యంలో జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో ముఖ్యంగా యువత,విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు, బయో డైవర్సిటీ కన్సర్వేషన్ అవార్డులను అందించడం జరుగుతుందని ఎపి బయోడైవర్సిటీ బోర్డు సభ్య కార్యదర్శి కృష్ణ మూర్తి తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఈనెల 21వ తేదీన ఉదయం 9గం.ల నుండి విశాఖపట్నం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల పారులో 9-10 తరగతుల విద్యార్థిణీ విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖనం,వకృత్వ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

జీవ వైవిధ్యానికి సంబంధించి కొంత సంక్షిప్త సమాచారం.

భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం.నేడు మన భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవవైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం.మన జీవనశైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవవైవిధ్యం దెబ్బతింటోంది. ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి. ఇది వరకు ప్రతి ఇంటిలో పిచ్చుకలు ఉండేవి.రాను రాను అవి కనుమరుగైపోతున్నాయి. ప్రపంచంలోని 12 మహా జీవవైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి.సుమారు 45 వేల వృక్ష జాతులు,దాదాపు 77 వేల జంతు జాతులు మన దేశంలో ఉన్నాయి.కానీ ఇదంతా గతం.నేడు విస్తారమైన జీవ సంపదలో 10 శాతానికి పైగా ప్రమాదంలో ఉంది.వాటిలో చాలా జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి.గత కొన్ని దశాబ్దాల్లో 50 శాతానికి పైగా అరణ్యాలు,70 శాతానికి పైగా నీటి వనరులు కనుమరుగై పోయాయి.విస్తారంగా ఉన్న పచ్చిక బయళ్ళను మన జీవన శైలితో రూపుమాపేశాము. సముద్రతీరాలను అతలా కుతలం చేసేశాము.ఇవన్నీ చాలవన్నట్టు అరణ్యాల్లోని వన్యప్రాణుల్నివేటాడి కొందరు అంతమొందిస్తున్నారు.

వ్యవసాయంలో రసాయనిక ఎరువులకు,కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా,విచక్షణా రహితంగా వాడేలా చేసింది.దీంతో మన నేలను,దానిపై నివసించే విలువైన జీవ సంపదను కోల్పోవాల్సి వచ్చింది.

మన దేశంలో ఆదివాసులు (గిరిజనులు,కొండజాతి ప్రజలు) ఎక్కడున్నారో అక్కడ జీవవైవిధ్యం ఎక్కువగాను, పదిలంగానూ అక్కడే జీవ వైవిధ్యం కూడా ఎక్కువగా ఉంది.ఎన్నో పంటలలో వైవిధ్యాలు, రకాలు, ఆదివాసులు నివాసాలున్న ప్రాంతాల్లోనే అధికం.ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవవైవిధ్యాన్నిదెబ్బతీస్తోంది.వీటిని రూపొందించే, ప్రవేశపెట్టే విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి.జన్యుమార్పిడి వల్ల వచ్చే ప్రభావాలు స్వల్ప కాలంలో,దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్యయనం చేయకుండా వీటిని ఏజీవ జాతుల్లోనూ ప్రవేశ పెట్టకూడదు.తొందరపడితే ప్రస్తుతం మనుగడలోని జీవజాతికే ప్రమాదం వాటిల్లుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

మనం జీవ వైవిధ్యాన్ని కాపాడు కోవాలంటే మన జీవనశైలిని మార్చుకోవాలి. రసాయన కాలుష్యాన్ని అరికట్టి భూతాపాన్నితగ్గించాలి. జంతువుల్ని,మొక్కల్ని పరిరక్షించు కోవాలి. చాలా మంది జంతువుల చర్మాలతో చేసే వస్తువుల్ని వాడుతుంటారు. దీన్ని మానుకోవాలి.మొక్కలు నాటి పర్యావరణాన్నిపరిరక్షించుకుందాం.

# పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు సత్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు కరణం సంజన (588) ఎం వరుణ్ సందేశ్ (587), కే జై రాజ్ (586), జీవీఎంసీ అనకాపల్లి పట్టణ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు పండితురాలు విఆర్ రాజేస్వేరీ దేవి తదితరులను ఘనంగా సత్కరించారు. స్థానిక వై ఎం వి ఏ హాల్లో మంగళవారం అనకాపల్లి జిల్లా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు పెతకంశెట్టి శివ సత్యనారాయణ జోసెఫ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జోసెఫ్ మాట్లాడుతూ తన స్వంత నిధులతో విద్యా, వైద్య రంగాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా స్థాయిలో చేద్దామని తొలిత భావించామన్నారు. అయితే ఎన్నికల విధుల్లో సిబ్బంది ఉండడంతో ముందుగా అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పాఠశాల తెలిసిన తర్వాత దశలవారీగా ఆగస్టు 15 లోపు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్న పాఠశాలలకు వెళ్లి అక్కడే ఆ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వారి గురువులను సత్కరించనున్నామన్నారు. మొత్తం మార్కులు సాధించి విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమెంటో లతో పాటు నగదు పారితోషకాలను అందజేస్తున్నామన్నారు. అలాగే వైద్యం, సామాజిక రంగాల్లోనూ త్వరలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. సీనియర్ ఉపాధ్యాయులు మారిసెట్టి వెంకట అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి కన్స్యూమర్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెలగా కాశీపతి, కుంచం నూకయ్య శెట్టి, వినకోట బుచ్చిరాజు, పూసర్ల నరసింగరావు, పెతకంశెట్టి అప్పారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు. 30 ఏళ్లుగా తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జోసెఫ్ దంపతులను పలు సంస్థలు ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లు తనిఖీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం ల వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్, పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ బుధవారం తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూం లకు కల్పించిన మూడంచెల భద్రత, బందోబస్తు పరిశీలించారు. మొదటి స్థాయిలో స్థానిక పోలీసులు, రెండవ స్థాయిలో రాష్ట్ర సాయుధ బలగాలు, మూడవ స్థాయిలో కేంద్ర సాయుధ బలగాల పహారా ఏర్పాటు చేసారు. రేయింబవళ్ళు పహారాతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అప్రమత్తం గా ఉండాలని భద్రతా అధికారులకు తెలిపారు. భద్రతా ఏర్పాట్లు తనిఖీ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ మరియు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 144 సెక్షన్ అమలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్ల వ్యాప్తంగా 144 సెక్షన్ విధిస్తూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ప్రశాంత వాతావరణానికి ఎవరూ భంగం కలిగించరాదని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడా ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సెక్షన్ 144 విధించడం జరిగింది. 144 సెక్షన్ తక్షణం అమలులోకి వస్తుందని చెప్పారు. తద్వారా ఎక్కడా ప్రజలు గుంపులుగా ఉండరాదు. ప్రజలు గమనించాలని ఆయన సూచించారు.

# నేషనల్ పోలీస్ అకాడమీ చెందిన 9 మంది ట్రైనీ ఐపీఎస్ లోను సత్కరించిన ఎస్పి మురళీ కృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ లు వారి ఆధ్వర్యంలో నేషనల్ పోలీస్ అకాడమీ చెందిన 9 మంది ట్రైనీ ఐపీఎస్ అధికారులు మరియు భూటాన్, మాల్దీవ్స్ దేశాలకు చెందిన అధికారులు అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల బందోబస్తు విధులు, భద్రత ఏర్పాట్లు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై వీరు ఈ నెల 8 నుండి 13. వరకు అనకాపల్లి జిల్లా పరిధిలో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రత్యక్షంగా పాల్గొని అవగాహన పొందారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బందోబస్తు విధులలో భాగంగా పోలింగ్ రోజు జరిగే వివిధ బందోబస్తు ఏర్పాట్లను గమనించి, నేర్చుకున్నారు. బలగాల సమీకరణ మరియు మొహరింపు, భద్రత సమస్యలను పరిష్కరించడం మరియు సివిల్ మరియు పోలీస్ పరిపాలన సమర్థవంతంగా నిర్వహించడం వంటి విషయాలుతో పాటు జిల్లా పోలీసులు మరియు పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించడం, సెక్టర్ మొబైల్, ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు నిఘా బృందాలతో పని చేయడం, కంట్రోల్ రూమ్, చెక్ పోస్ట్ లను, పోలింగ్ బూత్, కౌంటింగ్ సెంటర్, ఈవీఎం నిల్వ కేంద్రాలను సందర్శించడం ఎన్నికల అబ్జర్వర్, వ్యయపరిశీలక అధికారులతో సమావేశం అయ్యి విలువైన సలహాలు, సూచనలు పొందారు. 2024 సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో భాగం పంచుకున్న ట్రైనీ ఐపీఎస్ అధికారులను అభినందించి సత్కరించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.ఈ కార్యక్రమంలో ఎన్నికల పోలీస్ పరిశీలకులు మోహన్ ఎం దహిఖర్ ఐపీఎస్, అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

# స్టార్ క్యాంపెయినర్లను సత్కరించిన వాకర్స్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో బుధవారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టార్ క్యాంపెయినర్ కాండ్రేగుల సత్యనారాయణ ఎన్నికల వర్తకుల టీమ్ లీడర్ బొడ్డేడ రాములను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లబ్ అధ్యక్షులు కాండ్రేగుల జగ్గారావు ఎల్లపు సత్యనారాయణ కర్రి శివన్నారాయణ మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అనకాపల్లి పట్టణంలో పాత 16 వార్డులో కూటమి అభ్యర్థులను ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కొణతాల రామకృష్ణల విజయాన్ని కాంక్షిస్తూ సుమారుగా 40 రోజులు చక్కని ఎన్నికల ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి పనిచేయడం గర్వకారణం అని ప్రతి వీధుల్లో కాలనీలో మహిళలకు అర్థమయ్యే విధంగా ప్రచారం నిర్వహించడం అభినందనీయమని డాక్టర్ డిడి నాయుడు కాండ్రేగుల సూరి సత్యనారాయణ కాండ్రేగుల రామలింగేశ్వరరావు అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించిన ఎస్ఎఫ్ఐ సత్యనారాయణకు క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. నిస్వార్థంగా పనిచేసిన సత్యనారాయణ బొడ్డేడ రాము ని ఏ వార్డుకు వెళ్లిన ఈ టీమ్ చూసి అక్కడ ఉన్న ఓటర్ల అభినందించడం ఆనందదాయకం అన్నారు.

# ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన అధికారులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్ లను శంకరం గ్రామం, జిల్లా కలెక్టరేట్ దగ్గరనున్న ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచడం జరిగింది. మంగళవారం ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటుచేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డు ను, జిల్లా ఆర్మ్ పోలీస్ గార్డు ను సివిల్ పోలీస్ బందోబస్తును పరిశీలించి పలు సూచనలు, ఆదేశాలను జారీ చేయడం జరిగింది. స్ట్రాంగ్ రూమ్ కి నలువైపులా పోలీస్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కేవీ మురళీకృష్ణ, తెలిపారు.



ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతముగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ అధికారులకు ఆదేశించారు.

అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకునే అవకాశం లేకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ పికెట్లు మరియు మొబైల్ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు.

ప్రజలు, రాజకీయ పార్టీలు వారు అందరూ సంయమనం పాటించాలని, ఏమైనా ఇబ్బందులు ఎదురైన యెడల పోలీస్ వారికి తక్షణం సమాచారం అందించాలని, నిరంతరం అందుబాటులో పోలీసు వారు ఉంటారని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ .మురళీకృష్ణ తెలిపారు.

# సినిమా




## సమంత వ్యవహారం అంతా ప్రచారమేనా?



బాలీవుడ్ లో రష్మిక మందన్నా ఏ రేంజ్ లో దూసుకుపోతుందో చెప్పాల్సిన పనిలేదు. పుష్పతో పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెట్టిన తర్వాత 'గుడ్ బై'..'మిషన్ మజ్ను'..'యానిమల్' లాంటి హిందీ చిత్రాలు చేసింది. ప్రస్తుతం 'చావా' లో నటిస్తోంది. ఇటీవలే సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్' లోనూ ఛాన్స్ అందుకుంది. ఇక నేచురల్ పెర్ఫార్మర్ సాయి పల్లవి కూడా నిన్న గాక మొన్న హిందీ మార్కెట్ కి వెళ్లింది. అప్పుడే రెండు సినిమాలు లైన్ లో పెట్టింది. రణబీర్ కపూర్ సరసన 'రామాయణ్' లో నటిస్తుంది. ఇది పాన్ ఇండియా ప్రాజెక్ట్. దీని కంటే ముందు మరో హిందీ సినిమా కి కమిట్ అయింది. ఆ సినిమానే అమ్మడి బాలీవుడ్ డెబ్యూ అవుతుంది. అదే అమీర్ ఖాన్ తనయుడితో చేస్తోన్న చిత్రం. ఇక కీర్తి సురేష్ అలియాస్ కళావతి గురించి చెప్పాల్సిన పనిలేదు. 'అక్క' అనే ఫేమస్ వెబ్ సిరీస లోఛాన్స్ అందుకుంది. అందులో ప్రియమణితోనూ పోటీకి సై అని ముందుకెళ్లింది. ఇదిగాక ఈరోయిన్ గా 'బేబి జాన్' లో నటిస్తోంది. ఇంకా కొత్త కథలు వింటోంది. మరి సమంత పరిస్థితి ఏంటి? అంటే పేరు గొప్ప ..ఊరు దిబ్బ అన్నట్లుగానే కనిపిస్తుంది. రెండేళ్ల నుంచి బాలీవుడ్ అంటూ సమంత ఊరేగడం తప్ప ఇంతవరకూ ఒక్క రిలీజ్ కూడా లేదు. ఏ సినిమాకి సైన్ చేసింది లేదు. తాప్సీ బ్యానర్లో ఛాన్స్ అందుకుందని ప్రచారం తప్ప అందులో వాస్తవం తెలియదు. నటించిన 'సీటాడెల్' హిందీ వెర్షన్ కూడా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాలేదు. ఇంకా ఆ హీరో సరనస నటిస్తుంది? ఈ హీరోతో రొమాన్స్ చేస్తుందని? సోషల్ మీడయా కథనాలు తప్ప! ఏ హీరోతోనూ రొమాన్స్ ఇంతవరకూ కన్ఫమ్ కాలేదు. కరణ్‌జోహార్ తో టాక్ షోలు..అక్షయ్ కుమార్ తో డాన్సింగ్ షోలు తప్ప సమంత వాళ్లతో పనిచేసేది ఏమైనా ఉందా? అంటూ సోషల్ మీడియాలోకొత్తగా ఎటాకింగ్ కూడా మొదలైంది. సమంత ఇంతవరకూ బాలీవుడ్ లో చేసింది 'ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ తప్ప! మిగతా అంతా మీడియా సృష్టించిన హైప్ గానే కనిపిస్తుందని నెటి జనులు అభిప్రాయపడుతున్నారు. మరి వీటన్నింటికి సమంత ఎప్పుడు? ఫుల్ స్టాప్ పెడుతుందో ? చూడాలి.

## యంగ్ హీరోలకు దీటుగా 60 ఏళ్ల హీరో!



సూపర్ స్టార్ రజనీకాంత్ యంగ్ హీరోలకు ధీటుగా పనిచేస్తున్నారు. ఓవైపు ఒప్పుకున్న సినిమాలు పూర్తి చేస్తూనే కొత్త ప్రాజెక్ట్ లు లైన్ లోపెడుతున్నారు. ప్రస్తుతం 'జైభీమ్' దర్శకుడు జ్ఞాన్ వేల్ తో 'వెట్టేయాన్' సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా ఈ సినిమా షూట్లోనే బిజీగా ఉన్నారు. చిత్రీకరణ ప్రారంభమైన దగ్గర నుంచి ఇంతవరకూ ఎక్కడా విరామం లేకుండా పనిచేసారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా రజనీకాంత్ తన వెర్షన్ షూట్ పూర్తి చేసారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ రివీల్ చేసింది. అన్ని పనులు పూర్తి చేసి ఇదే ఏడాది అక్టోబర్ లోనే చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రజనీకాంత్ కొత్త సినిమా పనుల్లో బిజీ అయ్యే ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ఇప్పటికే 'కూలీ' అనే చిత్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. స్క్రిప్ట్ సహా అన్ని పనులుపూర్తి చేసుకుని లోకేష్ ఎయిట్ చేస్తున్నారు. తాజాగా రజనీ ఫ్రీ అవ్వడంతో ఆ సినిమా పట్టాలెక్కించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమా ఎప్పుడైనా రెగ్యులర్ షూట్ కి వెళ్లే అవకాశం ఉంది. లోకేష్ కూడా షూటింగ్‌కి పెద్దగా సమయం తీసుకోడు. చాలా వేగంగా చిత్రీకరణ పూర్తి చేయగల దర్శకుడు. ఆయన గత సినిమా లియో అలా పూర్తి చేసి చెప్పిన తేదీకే ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. రజనీ సినిమా కూడా అలాగే పూర్తి చేసే అవకాశం ఉంది. 60 ఏళ్ల వయసులోనూ రజనీ వేగం ఏమాత్రం తగ్గలేదు. ఒక సినిమా సెట్‌లో ఉండగానే మరో సినిమా లైన్ లో పెట్టి సెట్స్‌కి వెళ్లిపోతారు. సాధారణంగా హీరోలు కొన్నినెలలు విశ్రాంతి తీసుకుంటారు. కానీ సూపర్ స్టార్ మాత్రం ఆ టైపు కాదు. తన పోర్షన్ పూర్తయితే నెక్ట్స్ ఏంటి? అని ముందే ఆలోచించి ఆచరణలో పెడతారు. ఇంకా రజనీకాంత్ తో సినిమాలు చేయడానికి చాలా మంది దర్శకులు క్యూలో ఉన్నారు. వాళ్లలో కొందరు కథల్ని కూడా ఒకే చేసారు.

## టాలీవుడ్.. ఆ రోజు ఏకంగా మూడు!








టాలీవుడ్ లో పెద్ద సినిమాల సందడి ఈ నెల నుంచే ఆరంభం అయ్యింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. అదే సమయంలో కాస్త బజ్ ఉన్న మూవీస్ ఈ నెలలో థియేటర్స్ లోకి వస్తున్నాయి. దాంతో పాటు జూన్ నుంచి ప్రతి నెల ఒక పాన్ ఇండియా మూవీ టాలీవుడ్ నుంచి ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఇవన్నీ కూడా వందల కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతున్నవే కావడం విశేషం. ఇక ఈ నెలలో సినిమాలకి సంబంధించిన కొన్ని అప్డేట్స్ ని ఆయా చిత్ర దర్శకులు ప్రేక్షకుల ముందుకి తీసుకొస్తున్నారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర మూవీ ఫస్ట్ సాంగ్ ని మే 20న రిలీజ్ కాబోతోంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు కావడంతో దేవర ఫస్ట్ సాంగ్ తో అతనికి బర్త్ డే విషెష్ చెప్పాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. అనిరుద్ రవిచందర్ దేవర చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఫస్ట్ సింగిల్ దేవర చిత్రంపై ఒక ఇంప్రెషన్ క్రియేట్ చేసే అవకాశం ఉంది. అనిరుద్ రవిచందర్ సాంగ్స్‌కి పబ్లిక్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ ఉంటుంది. దీంతో కచ్చితంగా ఓ మంచి సాంగ్ వింటామనే నమ్మకం ఫ్యాన్స్ లో ఉంది. అదే రోజు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప టీజర్‌ని కూడా ప్రేక్షకుల ముందుకి తీసుకొని రాబోతున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు ఒక పోస్టర్‌తో కన్ఫర్మ్ చేశారు. అలాగే మంచు మనోజ్ కమ్ బ్యాక్ మూవీకి సంబంధించిన అప్డేట్ కూడా మే 20న ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా ముగిసినట్లు తెలుస్తోంది. దాంతో పాటు తేజ సజ్జా హీరోగా కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీ మిరాయ్ ప్రతినాయకుడి గ్లింప్స్ ని రిలీజ్ చేస్తారని టాక్. పీరియాడికల్ జోనర్ లో యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథతో ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. మిరాయ్ చిత్రంలో కూడా తేజా సజ్జా సూపర్ హీరో క్యారెక్టర్ లో కనిపిస్తున్నాడని తెలుస్తోంది. మిరాయ్ మూవీలో తేజా సజ్జాకి విలన్ గా ఎవరు చేస్తున్నారనేది. మొత్తానికి నాలుగు సినిమాలకి సంబంధించిన కీలక అప్డేట్స్ ని మే 20న పబ్లిక్ ని ఎంటర్టైన్ చేయబోతున్నాయి. మరి వీటిలో ఏవి ప్రేక్షకులని ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తాయో చూడాలి.

## రాయ్ లక్ష్మీ.. లుక్స్ తోనే చంపేసేలా..



ఫ్యాన్స్ కి గ్లామర్ లుక్స్ తో కనుల విందు చేయడంలో హీరోయిన్ రాయ్ లక్ష్మి ఎప్పుడూ ముందుంటారు. తెలుగులో కాంచనమాల కేబుల్ టీవీ సినిమాతో పరిచయమైన ఈ బ్యూటీ తక్కువ టైమ్ టైమ్ లోనే ఇండస్ట్రీలో మంచి క్రేజ్ అందుకుంది. ఆ సినిమాలో అమ్మడు అందానికి అందరూ ఫిదా అయిపోయారు. ఇక మొదటి సినిమా ఫలితం ఎలా ఉన్నా కూడా అమ్మడు తనదైన శైలిలో గ్లామర్ రోల్స్ సెలెక్ట్ చేసుకుంటూ వెళ్ళింది. ఆతర్వాత రాఘవ లారెన్స్ కాంచన సినిమాలో మెరిసింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. దీంతో తెలుగులో పెద్దగా అవకాశాలు రాకున్నా దక్షిణాదిన చాలా సినిమాల్లో ఆమె అలరించారు. అయినప్పటికీ, స్టార్ హీరోయిన్ రేంజ్ కి మాత్రం చేరుకోలేదు. ఇక ఆ తరువాత నెమ్మదిగా హీరోయిన్ అవకాశాలు తగ్గిపోయాయి. ఆ టైమ్ లో ఐటెం సాంగ్స్‌లోనూ మెరిసింది ఈ బ్యూటీ. చిరంజీవి, పవన్ కళ్యాణ్ వంటి అగ్ర హీరోలతో ఆమె స్పెషల్ సాంగ్స్ లో ఆడిపాడారు. అందులో రత్తాలు సాంగ్ బాగా ఫేమస్ అయ్యింది. అప్పటి నుంచి ఆమెను తెలుగు ఫ్యాన్స్ ముద్దుగా రత్తాలు అనికూడా పిలుస్తూ ఉంటారు. బాలీవుడ్ లోనూ ఆమె వరుస ఛాన్సులు అందుకుంది. అందాల ఆరబోత విషయంలోను కాస్త డోస్ పెంచి బికినీల్లోనూ దర్శనమిచ్చింది. ఇక సోషల్ మీడియాలోనూ ఆమె షేర్ ఫోటోలకు ఎవరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. రెగ్యులర్ గా గ్లామరస్ ఫోటోలనే ఆమె షేర్ చేసే లక్ష్మీకి ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యాన్స్ కూడా ఎక్కువే. ఆమెకు కేవలం ఇన్ స్టాలో 7 మిలియన్స్ కు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఇక లక్ష్మీ షేర్ చేసే ఫోటోలకు లైకుల వర్షం, కామెంట్ల వరద కురుస్తూనే ఉంటుంది. రీసెంట్‌గా మరోసారి ఆమె సూపర్ హాట్‌గా కనిపించారు. స్టైలిష్ డ్రెస్సులో గాగుల్స్ పెట్టుకొని ఎంతో అందంగా కనిపోయించింది. ఆ స్లీవ్ లెస్ టాప్‌తో క్లీవేజ్ ఫోజులతో అదరగొట్టింది. ఆమె ఇచ్చిన అన్ని ఫోజులు స్టన్నింగ్ అనేలా ఉన్నాయి. ఇప్పుడు ఈ ఫోటోలు ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇక ఆమె ఫాలోవర్స్ సూపర్ స్టన్నింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. లక్ష్మీ ఇలాంటి గ్లామర్ ట్రీట్ గతంలో చాలా సార్లు ఇచ్చింది. ఈ లుక్స్ మాత్రం మైండ్ బ్లాక్ అయ్యేలా ఉన్నాయని మరికొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.

## సాయి పల్లవితో ఆ హీరో.. సెట్టయితే క్రేజీ కాంబో



ప్రేమమ్ మూవీతో మలయాళంలో హీరోయిన్ గా అడుగుపెట్టి తరువాత ఫిదా సినిమాతో తెలుగు వారికి దగ్గరైన అందాల భామ సాయి పల్లవి. ఈ రెండు సినిమాలతో సాయి పల్లవి సౌత్ లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. తన డాన్స్ తో పాటు అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకొని యూత్ క్రష్ గా మారిపోయింది. ఫిదా తర్వాత సాయి పల్లవి స్టార్ హీరోయిన్ అయిపోతుందని అందరూ భావించారు. అందుకు తగ్గట్లుగానే అమ్మడుకి అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. అయితే సాయి పల్లవి మాత్రం సెలక్టివ్ గా ప్రాధాన్యత బట్టి కథలు ఎంపిక చేసుకొని మూవీస్ చేస్తూ వచ్చింది. కథ నచ్చితే హీరో ఎవరనేది కూడా పట్టించుకోకుండా సాయి పల్లవి సినిమాలు చేసింది. తెలుగులో ఆమె చివరిగా విరాటపర్వం సినిమాలో కనిపించింది. తరువాత తమిళంలో చేసిన ఫీమేల్ సెంట్రిక్ మూవీ గార్గితో అలరించింది. చివరిగా శివకార్తికేయన్ అమరన్ మూవీలో సాయి పల్లవి కనిపించింది. రెండేళ్ల గ్యాప్ తర్వాత ఈ డాన్సింగ్ క్వీన్ తండేల్ మూవీ తెలుగులో చేస్తోంది. నాగ చైతన్యకి జోడీగా ఈ చిత్రంలో నటిస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో ఇంటరెస్టింగ్ ప్రాజెక్ట్ కోసం సాయి పల్లవిని సంప్రదిస్తున్నారంట. దిల్ రాజు ప్రొడక్షన్ లో విజయ్ దేవరకొండ హీరోగా రాజ్ కిరణ్ కోలా దర్శకత్వంలో ఒక మూవీ తెరకెక్కనుంది. ఈ మూవీ కథ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో ఉండబోతోందని తెలుస్తోంది. ఈ చిత్రంలో విజయ్ కి జోడీగా సాయి పల్లవిని హీరోయిన్ గా తీసుకోవాలని అనుకుంటున్నారంట. దర్శకుడు రవికిరణ్ సాయి పల్లవిని దృష్టిలో ఉంచుకొని ఆ క్యారెక్టర్ ని రాసుకున్నాడంట. దిల్ రాజు ప్రొడక్షన్ లో సాయి పల్లవి ఫిదా మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అలాగే ఎంసీఏ మూవీతో మరో హిట్ అందుకుంది. విజయ్ మూవీకి ఒకే చెబితే దిల్ రాజు ప్రొడక్షన్ లో సాయి పల్లవికి ఇది హ్యాట్రిక్ మూవీ అవుతుంది. దిల్ రాజు ఆమె డేట్స్ కోసం ప్రస్తుతం సంప్రదిస్తున్నారంట. కథ నచ్చితే సాయి పల్లవి కూడా ఒకే చెప్పే ఛాన్స్ ఉంది. అయితే ప్రస్తుతం సాయి పల్లవి హిందీలో ఎంట్రీ ఇచ్చి అమీర్ ఖాన్ తనయుడితో ఒక మూవీ చేస్తోంది. అలాగే పాన్ ఇండియా మూవీ రామాయణంలో సీతగా నటించబోతోంది. ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ కావడానికి రెండేళ్లయిన పట్టొచ్చు. ఇలాంటి పరిస్థితిలో సాయి పల్లవి విజయ్ కోసం డేట్స్ అడ్జస్ట్ చేసుకొని జోడీ కట్టడానికి ఒకే చెబుతుందా అనేది చూడాలి. ఒక వేళ వీరిద్దరి కాంబోలో మూవీ స్తే మాత్రం కచ్చితంగా అది క్రేజీ ప్రాజెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంటుందని సినీ విశ్లేషకులు అంటున్నారు.

# జైళ్లో శాఖలో అనేక సంస్కరణలు చేసిన అధికారి కృష్ణారావు

## సబ్ జైలు పర్యవేక్షణ అధికారి గణేష్ రెడ్డి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సబ్ జైల్ లో జిల్లా ఉపకారాగారముల శాఖ అధికారి బి.కృష్ణారావు పదవీ విరమణ వీడ్కోలు సందర్భముగ జరిగిన కార్యక్రమంలో సబ్ జైల్ పర్యవేక్షణాధికారి వై.ఎన్.గణేశ్ రెడ్డి చేతు లమీదుగా .కృష్ణా రావు కు దుశ్శాలువా,పూలమాల ను వేసి ఘనంగా సత్కరించారు. సబ్ జైల్ సిబ్బంది కూడా .కృష్ణా రావునుశాలువా కప్పి,పూల వేసి మెమొంటోను అంద జేసి ఘనముగా సత్కరించారు.

ఈ కార్యక్రమం లో సబ్ జైల్ పర్యవేక్షణాధికారి గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెలలో పదవీ విరమణ చేస్తున్న మన జిల్లా ఉపకారాగారముల శాఖ అధికారి కృష్ణారావు 31 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వివిధ జైళ్ల లో వివిధ హోదాలలో పనిచేసి ఏ విధమైన రిమార్కులు లేకుండా తను పని చేసిన కాలము లో జైళ్ల శాఖలో అనేక సంస్కరణ,సంక్షేమ కార్యక్రమాల ద్వారా జైళ్లలో గల ఖైదీల పరివర్తన సంస్కరణ ల కోసం విశేష కృషి చేసి తన ఉన్నతాధికారుల మన్ననలను అందుకున్న ఉత్తమ అధికారిగా మంచి పేరును సంపాదించుకున్న మంచి మనసున్న గొప్ప వ్యక్తి యని కొనియాడారు

ఈ కార్యక్రమ కన్వీనర్ సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్,అధ్యక్షులు, మాజీ జైల్ హెడ్ వార్డర్ బల్లా నాగభూషణం మాట్లాడుతూ కృష్ణారావు సేవలు అపూర్వమన్నారు. సబ్ జైల్ అధికారులు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉపకారాగారాల అధికార. బి.కృష్ణా రావు మాట్లాడుతూ ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నాకు ఘన సన్మానం ఏర్పాటు చే సి న జైల్ అధికారి గణేష్ రెడ్డి కి జై సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలియ చేశారు,జైల్ సిబ్బంది,జైల్ మహిళా సిబ్బంది రీమాండ్ ఖైదీలు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు ఖాయం : కిషన్‌రెడ్డి



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 100 శాతం కూటమి భాగస్వామ్య పార్టీల గెలుపు ఖాయమన్నారు. ఏపీలో రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోందన్నారు. ఢిల్లీలోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కుట్రలతో గెలవాలని ప్రయత్నించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రెండంకెల సీట్లు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

తెలంగాణలో భారాస, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం భాజపానే అని పేర్కొన్నారు. "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుకాలంలో ఉంది. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించట్లేదు. పెళ్లి చేసుకుంటే తులం బంగారం ఇస్తామన్నారు.. ఎవరికి ఇచ్చారు? ఇచ్చిన ఏ హామీ కాంగ్రెస్ అమలు చేయట్లేదు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పడం మానుకొని ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలి. హామీలపై అడుగడుగునా కాంగ్రెస్‌ను నిలదీస్తాం" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# ఏపీలో హింసాత్మక ఘటనలపై ఈసీ సీరియస్..!




ఏపీలో పోలింగ్ తర్వాత పలు చోట్ల చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది . ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు సమన్లు జారీ చేసింది. ఏపీలో పోలింగ్ తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై వివరణ కోరింది. వ్యక్తిగతంగా ఎన్నికల సంఘం ముందు హాజరై వివరణ ఇవ్వాలని సీఎస్, డీజీపీకి ఆదేశించింది.

పల్నాడు, చంద్రగిరి, తిరుపతి, తాడిపత్రి, నంద్యాల జిల్లాలో జరిగిన హింసను ఎందుకు కంట్రోల్ చేయలేకపోయారని ప్రశ్నిస్తూ వ్యక్తిగతంగా ఢిల్లీకి వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పోలింగ్ జరిగి రెండు రోజులు కావస్తున్నా రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలు, అల్లర్లు అదుపులోకి తీసుకురాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో గురువారం వారిద్దరు ఢిల్లీకి వెళ్లనున్నారని తెలుస్తోంది. ఈసీకి వాస్తవ పరిస్థితులు వివరించనున్నారు.

# కేంద్ర ప్రభుత్వం, అదానీ గంగవరం పోర్టు యాజమాన్యాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం వైఫల్యం వల్ల గంగవరం పోర్టు గత 25 రోజుల నుండి స్తంభించింది. పోర్టు కార్మికుల సమస్యలను పరిష్కరించ కుండా యాజమాన్యం జాప్యం చేస్తు న్నది. గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్న పర్మినెంట్ కార్మికులందరకూ బేసిక్ కేవలం రూ.3400/-లు మాత్ర మే. నైపుణ్యం గల పోర్టు ఆపరేషన్, మెకానిక్, ఎలక్ట్రీషన్స్ కూడా నెలకు రూ. 17000/-లు మాత్రమే చెల్లిస్తు న్నారు. బోనస్ చట్టప్రకారం చెల్లించడం లేదు. గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని మే 3వ తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా అదానీ పోర్టు యాజమాన్యం అమలు చేయలేదు. గంగవరం పోర్టు కార్మికులు ఏప్రిల్ 30వ తేదీ నుండి డ్యూటీలో చేరడానికి సిద్ధపడినా గంగవరం పోర్టు యాజమాన్యం కార్మికులను నేటికీ డ్యూటీలోకి చేర్చుకోలేదు. అయినా కేంద్ర ప్రభుత్వం అదానీ పోర్టుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కేంద్ర బిజెపి ప్రభుత్వం, అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీయడానికి కుట్రచేస్తున్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గంగవరం పోర్టుకు మధ్య గోడమాత్రమే ఉంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన 2.5లక్షల టన్నుల కోకెన్ కోల్‌ను స్టీల్‌ప్లాంట్‌కు పంపకుండా గంగవరం పోర్టులోనే నిలిపివేసింది. కోక్ఓవెన్ డిపార్టుమెంట్‌లో రోజుకు 400 హిట్లు జరగాల్సిన ఉత్పత్తి కోకింగ్ కోల్ సరఫరా కానందున వంద హిట్లకు పడిపోయింది. కోక్ఓవెన్ బ్యాటరీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కేంద్ర బిజెపి ప్రభుత్వం అదానీలు కలిసి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీయడానికి కుట్ర చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నూరుశాతం విశాఖ స్టీల్ వాటాను అమ్మాలన్న నిర్ణయం కార్మికుల పోరాటంతో ఆగిపోయింది. దొడ్డిదారిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌కు అమ్మడానికి ఈ కుట్ర సాగుతున్నది. గంగవరం పోర్టు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కోసం నిర్మించబడిరది. కానీ, గంగవరం పోర్టును ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగించడం వలన నేడు విశాఖ స్టీల్ కష్టాల్లోకి నెట్టబడిరది. గంగవరం పోర్టును విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు స్వాధీనం చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

మే 3న ఎపి హైకోర్టు గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని ఆదేశించింది. అలాగే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కోకింగ్ కోల్ వెంటనే సరఫరా చేయాలని మధ్యంతర ఉత్తర్వులు హైకోర్టు స్పష్టంచేసింది. అయినా గంగవరం పోర్టు యాజమాన్యం హైకోర్టు ఉత్తర్వులను నేటికీ అమలు చేయలేదు. హైకోర్టు ఉత్తర్వులను తక్షణం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. గంగవరం పోర్టును విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అప్పగించాలి. అప్పుడే భవిష్యత్‌లో ఇటువంటి సమస్యలు లేకుండా స్టీల్‌ప్లాంట్ నడుస్తుందని సిఐటియు భావిస్తున్నది.

బుధవారం జగదాంబ వద్ద సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎం.కుమార్ మంగళంలు పాల్గొన్నారు.

# యలమంచిలి గెలుపు ధీమాలో ప్రధాన పార్టీలు

● సంక్షేమ పథకాలు గెలిపిస్తాయంటున్న వైసీపీ ● అంతుచిక్కని ఓటరు నాడి ● జూన్ 4న ఫలితాలు వచ్చే వరకు తప్పని నిరీక్షణ





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో గెలుపుపై ప్రధాన పార్టీలైన వైసిపి,జనసేన అభ్యర్థులు విజయం తమదేనంటే కాదు తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో 2,06,394 మంది ఓటర్లకు గాను రిటర్నింగ్ అధికారి ఇచ్చిన సమాచారం మేరకు 85.94 శాతం అంటే 1,77,376 ఓట్లు పోలైనట్లు చెపుతున్నప్పటికీ పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో సహా పూర్తి గణాంకాలు తెలియాల్సి ఉంది. మంగళవారం వైసిపి అభ్యర్థి,ఎమ్మెల్యే యువి రమణమూర్తితో పాటు జనసేన అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ల క్యాంపు కార్యాలయాలకు నియోజవకర్గంలోని 246 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఏజెంట్లు, కార్యకర్తలు, నాయకులు వారి వారి నాయకులలు అభినందనలు తెలిపారు. ఎవరికి వారే ఎన్నికలపై సమాచారం అందిస్తూ పరిస్థితులు తమకే అనుకూలంగా ఉన్నాయని, గెలుపు తమదేనంటూ ఇరువురు నాయకులకూ భరోసా కల్పిస్తున్నారు. దీంతో ఇరుపార్టీలకు చెందిన కార్యాలయాల్లో సందడి వాతావరణం ఏర్పడింది.మునగకపాక,అచ్యుతాపురం , రాంబిల్లి, యలమంచిలి మండలాలు, యలమంచిలి మున్సిపాలిటీలలో కూటమిలోని బీజేపీ,టీడీపీ కార్యకర్తలు,నాయకులు ఉత్సాహంగా పనిచేసి టిడిపికి ఓట్లు ఎక్కువగా పడేలా కృషి చేయడం కనిపించింది. అలాగే వైసిపి కేడర్‌కూ అన్ని గ్రామాల్లో తమ అభ్యర్థి విజయానికి అంకిత భావంతో పనిచేసి ఓటర్లను బూత్‌లకు రప్పించడంలో విజయవంత మయ్యారు. కొన్ని బూత్ లలో రాత్రి 11 వరకు పోలింగ్ నమోదయింది. ఓటింగ్ లో పాల్గొన్న ప్రజలు ఏ పార్టీకి అధికంగా ఓట్లు వేశారనేది తెలియాలి అంటే జూన్ 4వరకూ వేచి చూడాల్సిందే... ఈ నిరీక్షణ ఆ రోజు ముగింపుకు చేరుకోనుంది.

# మండల సమావేశానికి అధికారులు డుమ్మా కొట్టడంపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండల సమావేశానికి హాజరు కాకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు మూడు మండల సమావేశాల నుంచి డుమ్మా కొడుతూ నిర్లక్ష్యం వ్యవహ రించిన వారి జాబితాను సిద్ధం చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీపీ సూరిబాబు కు సూచించారు. 32 పంచాయతీల కార్యదర్శులలో కనీసం పదిమంది కార్యదర్శులు కూడా సమావేశానికి హాజరు కాకపోవడం పై వారి సేవలపై పూర్తి అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నామన్నారు. అలాగే ప్రధానంగా గత తహసీల్దార్, ప్రస్తుత కోరాడ శ్రీనివాసరావు తదితర రెవిన్యూ అధికారులు కూడా సక్రమంగా హాజరు కావడం లేదు. ఇదే ఆనవాయితీ కొనసాగితే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అందరూ ఏకపక్ష నిర్ణయం తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేద్దామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్న కారణంతో ప్రధానంగా మూడు సమస్యలపై మాత్రమే అందులో మొదటిది త్రాగునీరు జలజీవన్ మిషన్ పనులపై ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఏఈ శ్రీనివాసరావును పలుచోట్ల సమస్యలపై ప్రశ్నించారు. పిసినికాడ పంచాయతీలో సాయి నగర్, బి ఆర్ టి కాలనీ తదితర పైపులైన్ పనులు త్రాగునీరు అందించే కార్యక్రమాలపై ప్రశ్నించారు. మండలంలో అనేక గ్రామాల్లో జలజీవన్ మిషన్ పనులు నిర్లక్ష్యంపై ప్రశ్నించారు. అనంతరం విద్యుత్తు కోత విధింపుల పై పలు గ్రామాల ఎంపిటిసిలు సర్పంచ్లు సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రధానంగా వ్యవసాయదారులకు 7 గంటల విద్యుత్తును 9 గంటల పునరుద్ధరించాలని కోరారు. తుమ్మపాల తదితర కొన్ని ప్రాంతాల్లో లో వోల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్నామన్నారు, వెంకుపాలెం పంచాయతీ కార్యాలయానికి కరెంట్ బిల్లు చెల్లించినప్పటికీ ఎందుకు పవర్ కట్ చేశారన్న దానిపై ఏ ఈ దుర్గాప్రసాద్ అధికారులు సమాధానం చెప్పలేకపోవడంతో అసంతృప్తి చెందారు. అలాగే వీధిలైట్లకు పలుచోట్ల విద్యుత్ కనెక్షన్ ఇవ్వవలసి ఉన్నచోట్ల తక్షణం కనెక్షన్లు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ ఏవో రంగాచారి మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడనవసరం లేదని 14 వందల క్వింటాళ్ల వరి విత్తనాలను అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను అందుబాటులో ఉంచామన్నారు. ఎరువులు ఇతర అపరాలు సిద్ధంగానే ఉన్నాయని చెప్పారు. ప్రజలకు ఎంతగానో నిత్యం ఉపయోగపడే రెవిన్యూ శాఖ నిర్లక్ష్యంపై పూర్తిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, రైతులకు అత్యధికంగా రుణాలు పొందేందుకు డిజిటల్ సైన్ తదితరది అందుబాటులో లేక అధికారులు చుట్టూ రైతులు తిరగాల్సి వస్తుందని మండలంలో అధికారులు అందుబాటులో ఉండక పోవడం పట్ల సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. . కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బీసెట్టి వరాహ సత్యవతి, వైస్ ఎంపీపీలు విల్లూరి సూర్యకళ, ఐత ఆనందరామ్, పంచాయతీరాజ్ ప్రాజెక్టు డి ఈ సత్యనారాయణ, ఎంపీటీసీలు నారిపిన్ని చంద్రశేఖర్, చదరం నాగేశ్వరావు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# రామనారాయణంలో ప్రారంభమైన ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీరామనారాయణం లో 17వ తేదీ వరకు మూడు రోజులు పాటు జరుగనున్న వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం విజయవంతంగా ఈరోజు ప్రారంభమైంది ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రముఖ రచయిత తవాస్మి, మనస్వి మరియు తపస్వి, బెంగళూరుకి చెందిన శ్రీరామ చక్రధర్ , శారద దీప్తి పిల్లలకు, పెద్దలకు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగటానికి అవసరమయ్యే వ్యక్తిత్వ వికాసపు సూత్రాలను వివరించారు.సుమారు 200 మంది ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు . ఆలయ అర్చకులు చాణక్య , హర్ష శాంతి మంత్రాలు, ఆశీర్వచనాలు తో కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు ఉచిత బస్సు సౌకర్యాన్నికూడా కల్పించారు .ఈ శిబిరంలో , ఎన్ సి ఎస్ ట్రస్టు సభ్యులు శ్రీ నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, చీఫ్ ఆడిటర్ బాలాజీ,ఉమాదేవి దంపతులు, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి సింహాద్రికి ఎన్విరాన్ మెంటల్ ఎక్సలెన్స్ అవార్డు







**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఎన్టీపీసి సింహాద్రికి ఎన్విరాన్ మెంటల్ ఎక్సలెన్స్ అవార్డు దక్కిందని సింహాద్రి పి ఆర్వో అఖిలేష్ త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.మే 4 2023న న్యూ ఢిల్లీలోని ఎపెక్స్ ఇండియా ఫౌండేషన్ ద్వారా ఎన్విరాన్‌మెంటల్ ఎక్సలెన్స్ కోసం గ్రీన్ లీఫ్ ప్లాటినం అవార్డు 2023 అందించబడింది.షీల్డ్ మరియు మెరిట్ సర్టిఫికేట్‌తో కూడిన ఈ అవార్డు ఉత్తమ అభ్యాసాలను అవలంబించడం ద్వారా ఎన్టీపీసి సింహాద్రి యొక్క నిరంతర కృషి మరియు సహకారాన్ని హైలైట్ చేస్తుంది.ఎన్టిపిసి సింహాద్రి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు వరుసగా ఎంపిక కావడం ఇది మూడోసారని తెలిపారు.పచ్చదనం మరియు పరిశుభ్రమైన పర్యావరణం కోసం దాని బలమైన నిబద్ధతను సూచిస్తుంది.క్లీన్ అండ్ గ్రీన్ ప్రొడక్షన్ కోసం దీర్ఘకాలంలో పర్యావరణ ప్రాంతాలపై సానుకూల ప్రభావం చూపే క్రియాశీల ప్రమేయం మరియు చర్యలను కొనసాగిస్తూ పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న ఉత్సాహాన్ని ప్రశంసించడం ఈ అవార్డు ఉద్దేశమని అధికారులు తెలిపారు.


# వెన్నెల పాలెం హనుమాన్ కాలనీలో వాటర్ ట్యాంక్ పరిశీలించిన కార్యదర్శి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, వెన్నెలపాలెం హనుమాన్ కాలనీ లో వాటర్ ట్యాంకును బుధవారం గ్రామ కార్యదర్శి వరలక్ష్మి పరిశీలించారు. జై హనుమాన్ యూత్ సభ్యులు వాటర్ ట్యాంక్ శుభ్రం చెయ్యాలని మరియు కాలువలలో చెత్త పేరుకుపోయిందని కాలువలు కుడా శుభ్రం చేయించాలని గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. వెంటనే గ్రామ కార్యదర్శి వరలక్ష్మి స్పందించి కాల్వలను మరియు వాటర్ ట్యాంక్ ను పరిశీలించి రెండు రోజులలో సమస్యలు పరిష్కరిస్తానని అలాగే వీధి లైట్స్, బ్లీచింగ్ వెయ్యిస్తానని అన్నారు. వేసవి కాలం కావటం తో భూగర్భ జలాలు తక్కువ ఉండటం వలన నీటి సమస్యలు ఏర్పడుతున్నాయని వీలైనంతవరకు నీటి వాడకం తగ్గించుకోవాలని, నీటిని వృధా చెయ్యొద్దని సూచించారు.

ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది దుర్గారావు, బాలాజీ మరియు జై హనుమాన్ యూత్ అధ్యక్షులు సన్యాసి నాయుడు, మరియు యూత్ సభ్యులు సుధీర్, రవితేజ, గిరి, శ్రీను, హరి, హేమంత్, పవన్ సాయి, కృష్ణ, అప్పు, మోహన్ దుర్గా, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు మే 30వ తేదీ వరకు పొడిగించింది. ప్రస్తుతం ఆయన తీహార్ జైల్లో ఉన్నారు. నేటితో కస్టడీ ముగియడంతో మరో పదిహేను రోజులు పొడిగించింది. సిసోడియాను ఈడీ అధికారులు వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు.

నిందితుల్లో ఒకరైన అరుణ్ పిళ్లై చేసిన అప్పీల్ ఆధారంగా... ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా సిసోడియాపై ఉన్న అభియోగాలపై వాదనలను కోర్టు వాయిదా వేసింది. మద్యం పాలసీ కేసులో గత ఏడాది మార్చి 9న ఈడీ మనీశ్ సిసోడియాను అరెస్ట్ చేసింది. నాటి నుంచి తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 94937 77390, 7382585777. Arilova : 90149 11305 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676